

2వ పేజీలో...

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా యోగా డే

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 22, జూన్ 2025 16 పేజీలు



# ఏసిబి దాడి.. రెవెన్యూ శాఖలో.. కలవరం

## అంగట్లో రేషన్ కార్డుల బేరాలు

4000 వేల రూపాయలు ఇస్తే రేషన్ కార్డు ..

ఏసీబీకి చిక్కిన కంప్యూటర్ ఆపరేటర్ నవక్రాంత్..

రెవిన్యూ శాఖకి కాసులు కురిపిస్తున్న రేషన్ కార్డుల జారీ..

7వేలే ఇస్తావా...? ఇంకో వెయ్యి ఇవ్వు అంటూ బేరమాడుతున్న ఎమ్మార్వో రాజారావు...

రాజారావు పై వేటు వేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్..

భూభారతి చట్టం మాటున రెవిన్యూ శాఖలో బ్రోకర్ల పాగ...

ఆ రెవిన్యూ కార్యాలయంలో "కేకే" చెప్తే అంతా ఓకే..

రెవెన్యూ శాఖలో కొందరు "అక్రమ రెవెన్యూ" పై కమర్షియల్ గా కన్నేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు నూతన రేషన్ కార్డుల జారీ, భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. ప్రజా ప్రయోజనం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు పథకాల పై రెవిన్యూ శాఖలో కొందరు అక్రమార్కులు ఆ పథకాలకు కొన్ని కొర్రీలు పెడుతూ కాసుల బేరాలకు బరితెగిస్తున్నారు. ఈ క్రమంలో విసిగి వేసారిన కొందరు లంచం ఇవ్వలేక ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తున్నారు.ఈ క్రమంలోనే శనివారం బూర్గంపాడు తహశీల్దార్ కార్యాలయం రేషన్ కార్డు జారీ ప్రక్రియకు 2500 రూపాలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సంఘటన జిల్లా వ్యాప్తంగా రెవిన్యూ శాఖలో తీవ్ర అలజడి రేపింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, ప్రభాతవార్త



ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ చిట్టింశెట్టి నవక్రాంత్

2వ పేజీలో...

### డిజిటల్ చెల్లింపులలో లంచం..

రేషన్ కార్డు దరఖాస్తును ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి కొత్త రేషన్ కార్డు జారీ చేయడం కోసం సంబంధిత అధికారులకు పంపంపించడానికి అధికారికంగా సహాయం చేసేందుకు రేషన్ కార్డు దరఖాస్తుదారుడు నుండి నుండి రూ.2,500/ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుకుబడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల తహాశీల్దార్ వారి కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్



2వ పేజీలో...

# కేవలం రిజిస్టర్డ్ డాక్యుమెంట్లతో.. హక్కురాదు

అమ్మినవారికి టైటిల్ లేకుంటే అవి తెల్లకాగితాలే

మదర్ డాక్యుమెంట్లు అనివార్యం

ఇంతకుమునుపు కోర్టు కేసులున్నాయేమో చూడాలి

సివిల్ తగాదాలప్పుడు కోర్టులు వీటిని పరిశీలించాలి

జాగ్రత్తగా తీర్పులివ్వాలి

సుప్రీంకోర్టు తాజా సంచలన మార్గదర్శకాలు

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

స్థిరాస్థులు అమ్మే సందర్భంలో ఆ అమ్మకందారుకి "టైటిల్" లేకపోతే కొన్నవారికి యాజమాన్య హక్కులు ఎట్టిపరిస్థితుల్లోనూ సంక్రమించవని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరోమారు సంచలన మార్గదర్శకాలు జారీ చేసింది. గౌరవ జస్టిస్ అభయ్‌ఎస్‌ఓకా ఓ కేసులో ఈనెల 11 వతేదీన దీనికి సంబంధించి సుదీర్ఘ వివరణ ఇవ్వడం దేశంలోని ప్రతీ పౌరుడికీ ఉపయుక్త మవుతున్నది. ఆస్థుల అమ్మకాలు కొనుగోళ్ళు, యాజమాన్య హక్కుల సంక్రమణ వంటి వాటిపై న్యాయమూర్తి ముఖ్యమైన న్యాయ సూత్రాలను ఇందులో పొందుపరిచారు. ప్రతీ చోటా ఇళ్ళ స్థలాల క్రయవిక్రయాల సందర్భంగా పెద్దఎత్తున మోసం జరుగుతున్న నేపథ్యంలో ఎంతో కష్టపడి సంపాదించుకున్న

## మరో వినూత్న పవర్‌ప్లాంట్ నిర్మాణానికి సింగరేణి శ్రీకారం

6వ పేజీలో...



## ఏసీబీ దాడి... రెవెన్యూ శాఖలో కలవరం

### (మొదటి పేజీ తరువాయి..)

చిట్టెంశెట్టి నవక్రాంత్. ఇతను రేషన్ కార్డు దరఖాస్తుదారుల నుండి లంచం డబ్బులను తరుచుగా డిజిటల్ చెల్లింపుల రూపంలో తీసుకుంటున్నట్లు సమాచారం.జిల్లా వ్యాప్తంగా ఇదేతంగం డిజిటల్ చెల్లింపుల ద్వారా నిత్యం వేలాది రూపాయలు చెల్లింపులు జరుగుతున్నాయని వినబడుతోంది. నవక్రాంత్ లాంటి కొందరు అక్రమార్కులు ఇకనైనా తమ పందా మార్చుకుని ప్రజలకు బాధ్యతాయుతమైన సేవలు అందజేస్తారా లేదా చూడాలి మరి.

**బాధ్యత మరచిన తహశీల్దార్...?**

ఆయనో మేజిస్ట్రేట్..తహశీల్దార్ అన్న సంగతి ఎప్పుడో మర్చిపోయాడు. విధి నిర్వహణలో ఈ సారు కాలు పెట్టి పనిచేసిన ప్రతిచోట అవినీతి కంపే.శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం సాక్షి గా అశ్వాపురం తహశీల్దార్ రాజారావు తన కార్యాలయంలో ఇంకొక వెయ్యి రూపాయలు ఇవ్వవా అంటూ కమర్షియల్ గా కాసుల బేరానికి తెగపడ్డ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. రెవిన్యూ శాఖ పరువు బజారుకీడ్చిన ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ చాలా సీరియస్ గా ఉన్నట్లు సమాచారం. రాజారావును సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**ఆయన అంతే అదే టైపు...**

తహశీల్దార్ రాజారావు తన సమీప బంధువుని తన కారు డ్రైవర్ గా పెట్టుకొని ఎన్నో అక్రమ వసూళ్లకు పాల్పడ్డాడనే ఆరోపణలు ఉన్నాయి.తన భార్య చరవాణి నెంబర్ కు సైతం రేషన్ డీలర్ల నుండి అనేకసార్లు డిజిటల్ చెల్లింపులు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం ఉంది.ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈయన అశ్వాపురం తహశీల్దార్ కుర్చీపై కన్నేసిన సంగతి ప్రభాత వార్త ముందే చెప్పింది.ఈ రెండు ఘటనలతో జిల్లాలో రెవిన్యూ శాఖ వ్యవస్థ ఎంత దిగజారుడుతనంగా ఉందో స్పష్టంగా తెలుపుతుంది.కక్కుర్తి కే బ్రాండ్ అంబాసిడర్ లా వ్యవహరించే ఈ రెవిన్యూ రాజా చిల్లర వ్యవహారాలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ఆ మండల ప్రజలు కోరుతున్నారు.

"ఆ రెవిన్యూ కార్యాలయంలో "కేకే" చెప్తే అంతా ఒకే.." అనే మరో విశ్లేషణాత్మక కథనంతో త్వరలో రెవెన్యూ శాఖలో అక్రమాలు మీ ముందుకు...

# సర్వజ్ఞ పాఠశాలలో యోగా డే వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 21, ప్రభాతవార్త**

ఖమ్మం విడివోస్ కాలనీలోని సర్వజ్ఞ స్కూల్ , శ్రీనివాస్ నగర్ లోని రెజోనే న్స్ పాఠశాలలో యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. యోగ గురువు పర్యవేక్షణలో విద్యార్థులచేత పద్మాసనము, భుజంగాసనము, వజ్రాసనము మొదలగు కొన్ని రకాల ఆసనాలను ప్రదర్శించారు.సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో భాగమయిన యోగా నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని మానసిక రుగ్మతలకు యోగా ఒక మంచి ఔషధంగా పనిచేస్తుందని యోగా ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.అనంతరం డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, ఒత్తిడి తగ్గుతుందని, శారీరక దృఢత్వం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది



ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కేవలం రిజిస్టర్డ్‌డాక్యుమెంట్‌తో హక్కు రాదు

### (మొదటి పేజీ తరువాయి..)

డబ్బుని కోల్పోతున్న మధ్య, దిగువ మధ్య తరగతి కుటుంబాల ప్రయోజనార్థం ఈ సుప్రీం మార్గదర్శకాలను పాఠకులకు అందించడం జరుగుతున్నది. ఇందులోని ప్రధాన అంశాలిలా ఉన్నాయి.

**రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు హక్కుని నిర్ధారించవు**

రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ఒక్కటే హక్కుని సంక్రమింపజేయదని జస్టిస్ అభయ్ఎస్ఓకా పేర్కొన్నారు. ఎవరైతే ఆస్తిని అమ్ముతున్నారో వారికి అట్టి ఆస్తిపై సర్వహక్కులు ఉండాలని, టైటిల్ లేకుండా అద్దగోలుగా విక్రయిస్తే కొన్నవారికి చట్టరీత్యా యాజమాన్య హక్కులు దక్కవని స్పష్టం చేశారు. ఇలాటి పరిస్థితిలో ఆ డాక్యుమెంట్ కేవలం తెల్లకాగితంగా మాత్రమే మిగిలిపోతుందన్నారు. ఇలాటి రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు ఏదేని సందర్భాల్లో కోర్టుకేసుల్లో ఇరుక్కున్నప్పుడు ట్రయల్ కోర్టులు చాలా జాగ్రత్తగా వ్యవహరించి అన్ని డాక్యుమెంట్లనూ నిశితంగా పరిశీలించాక మాత్రమే యాజమాన్య హక్కులపై తీర్పులివ్వాలని కూడా వారు విశదీకరించారు. అమ్మినవారికి అసలు హక్కు ఉందా లేదా అనే విషయాన్ని కోర్టు ట్రయల్ దశలో ఆ అమ్మినవారే నిరూపించుకోవాలని, అంటే "ప్రూఫాఫ్‌బర్డెన్" డాక్యుమెంట్ ఎగ్జిక్యూట్ చేసినవారిమీదనే ఉంటుందని కూడా స్పష్టంగా పేర్కొనడం గమనార్హం. ఇది చాలా ముఖ్యమైన విషయం కూడా. యాజమాన్య హక్కుల నిర్ధారణకు చట్టంలో ఏవైతే డాక్యుమెంట్లు ఉండాలని నిర్దేశించారో అవన్నీ రిజిస్ట్రేషన్ సమయంలో అమ్మకందార్లు సబ్‌రిజిస్ట్రార్లకు సమర్పించాలన్నారు. ఏదేని వివాదాలు ఎదురైతే ఇందుకు ఆ అమ్మినవారే పూర్తి బాధ్యత వహించాలని చెప్పారు. ఏదైతే ఆస్తి అమ్ముతున్నారో అది అమ్ముతున్న వారికి ఎలా సంక్రమించింది, వారసత్వంగా వచ్చిందా, ఎవరివద్దయినా గతంలో కొనుగోలు చేశారా, అనే విషయాన్ని వివరంగా డాక్యుమెంట్‌లో పొందుపరచాలన్నారు. వారసత్వంగా సంక్రమిస్తే అందుకు సమగ్ర డాక్యుమెంట్లు, అలాగే పూర్వం ఎక్కడైనా కొంటే కనక ఆనాడు అమ్మినవారికి ఏవిధమైన టైటిల్ ఉన్నది అనే అంశాలు స్పష్టం చేయడమే కాకుండా అందుకు ఆధారాలను కూడా లింకు డాక్యుమెంట్లుగా జోడించాలని సూచించారు.

**ఆస్తులు కొనేవారికి సూచనలు**

స్థిరాస్తులు కొనేవారికి గౌరవ న్యాయమూర్తి అనేక సూచనలు చేశారు. ఏదైతే కొనుగోలుచేయదలచుకున్నారో దానికి చెందిన డాక్యుమెంట్లను ముందుగా న్యాయనిపుణులకు చూపించి వారి సలహాలు తీసుకోవాలని న్యామూర్తి సూచించారు. ఇంతకుముందు ఇదే ఆస్తిపై ఏదేని కోర్టు కేసులు నడిచాయా ఒకవేళ ఉంటే ఆ లిటిగేషన్ పూర్వాపరాలేమిటి, ఒకవేళ రాజీ పడితే అంతటితో ఈ ఆస్తిపై టైటిల్ క్లియర్ అయిందా లేదా అనేది కూడా కొనుగోలు దారు సరిచూసుకోవాలని చెప్పారు. ప్రాపర్టీ లాస్, వివిధ కోర్టుల సైటేషన్లను అధ్యయనం చేయాలన్నారు. ఇవన్నీ సరిచూసుకోకుండా హడావిడిగా ఆస్తులు కొనేసి చిక్కుల్లో పడవద్దని హితబోధ చేశారు.

**వారసత్వపు హక్కు చెక్కుచెదరదు : హైద్రాబాద్ కోర్ట్**

తలితండ్రులు సంపాదించిన ఆస్తిపై వారి సంతానానికి సహజసిద్ధంగా వచ్చే వారసత్వపు హక్కు అనేది వాటాల పంపకం అధికారికంగా జరిగేదాకా చెక్కుచెదరదని (ఇంటెంట్) హైద్రాబాద్ 8.9 అదనపుశ్రేణి ఛీఫ్‌జడ్జి కోర్టు ఈనెల 18న సంచలన తీర్పు చెప్పింది. ఇది చాలా ఆసక్తికర కేసు. ఓ వ్యక్తి 2007 నుంచీ కనిపించకుండా పోయారు. దీంతో అతని భార్య అలానే కనిపించకుండా పోయిన వ్యక్తికి సంబంధించి ముగ్గురు సోదరులు, సోదరి, ఈ ఐదుగురూ కలిసి మెహదీపట్నంలో ఉన్న ఖరీదైన ఆస్తిని మరో వ్యక్తికి రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ద్వారా అమ్మేశారు. ఐతే ఇక్కడే ట్విస్ట్ మొదలైంది. ఎవరైతే కనిపించకుండా అదృశ్యమయ్యారో అతను పైన పేర్కొన్న కోర్టులో "ఓఎస్ నెంబర్:1020/2017" ద్వారా కేసు ఫైల్ చేశారు. ఈ విలువైన ఆస్తి తన తండ్రి స్వార్జితమని, అందువల్ల తనకు ఇందులో సహజంగానే వారసత్వపు ఆస్తి హక్కు ఉన్నదని, కానీ తన ప్రమేయం లేకుండా బతికున్న తనను పూర్తిగా పక్కనపెట్టేసి తన భార్య, అలానే తన తోబుట్టువులూ కుమ్మక్కయి తన వాటాను కూడా కలిపి అమ్మేసుకున్నారని, అందువల్ల అట్టి లావాదేవీని రద్దు చేసి తనవాటా తనకు వచ్చేలా తీర్పుచెప్పాలని అందులో కోరారు. వాదోపవాదాలు విన్న న్యాయస్థానం 18 వతేదీన తుది తీర్పు వెలువరించింది. కనిపించకుండా పోయినంత మాత్రాన పిల్లలకు తలితండ్రుల స్వార్జితపు ఆస్తిలో హక్కులు చెదిరిపోవని, ఎవరైతే భాగస్వామి ఉన్నారో వారికి తెలియకుండా జరిగిన ఈ క్రయం ఎట్టిపరిస్థితుల్లోనూ చెల్లదని, అందువల్ల 24.05.2017 తేదీన ఏదైతే ఈ కుటుంబం బంజారాహిల్స్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అమ్మిన ఆస్తితాలూకు రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెంబర్: 3036/2027 ప్లెయింటిఫ్‌పై (కనిపించకుండా పోయిన వ్యక్తి) బైండింగ్ ఉండదని తీర్పుఇవ్వడం నిజంగా మన సివిల్‌చట్టాల గొప్పదనమనే చెప్పాలి. ఈకేసుని ఇక్కడ ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందంటే అమ్మినవారికి సర్వహక్కులు ఉంటేనే తప్ప కొన్నవారి రిజిస్టర్డ్ డాక్యుమెంట్లకు చట్టబద్ధత ఉండదని చెప్పడానికి ఈ తీర్పే చక్కని ఉదాహరణ.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా యోగా డే

### పాల్గొన్న విద్యార్థులు, పలువురు ప్రముఖులు

**ఖమ్మం, ప్రభాతవార్త**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వక్తలు పేర్కొన్నారు. శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో కళాశాలలతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలలో యోగా డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. యోగా చేయడం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ పలు రకాల ఒత్తిళ్లతో జీవితం గడుపుతున్నారని దీని నుంచి బయజపడాలంటే ప్రతి రోజూ కచ్చితంగా యోగా చేయాలని తెలిపారు. దీని వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.

## ఆరోగ్య యోగ త్రివేణి

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 21, ప్రభాతవార్త**




అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రముఖ యోగ శిక్షకులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యురాలు మమత విద్యార్థినీ విద్యార్థులు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరి చేత సూర్య నమస్కారాలు ప్రాణాయామం వివిధ రకాల ఆసనాలు , ధ్యానం సాధన చేయించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి యోగ డే సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందిస్తూ మానసిక ఉల్లాసానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతీయ యోగ శాస్త్రం ప్రపంచానికి జీవన మార్గాన్ని నిర్దేశించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న , ముస్తఫా,క్యాంపస్ ఇన్చార్జి ఛార్లెస్ , సందీప్ పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో యోగా డే వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 21, ప్రభాత వార్త:**




స్థానిక శ్రీనగర్ కాలనీ రెజొనెన్స్, శ్రీనివాస్ నగర్ ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసనాలు విద్యార్థుల కోలాహలంతో యోగా దేను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ .. యోగా ఒక జీవన విధానం మనిషి యొక్క అంతర్గత శక్తులను నియంత్రించుకుంటూ ఆనందం, ఆరోగ్యంతో జీవించడం. నిజానికి మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి, ఆత్మశక్తి కలయిక. విజ్ఞానశాస్త్ర ప్రకారము యోగా అంటే పరిపూర్ణ జీవనసార విధానము అని అన్నారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగా మంచి ఆహారపు అలవాట్లను పాటించటం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం జీవిస్తూ ఉన్నత స్థాయిని అధిరోహించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, డాక్టర్ కిషోర్, ఎస్ వి ఎం పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు : ఇరువురి మృతి



*కామేపల్లి, జూన్ 21 ప్రభాత వార్త:*

ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఒకరు అక్కడే మృతి చెందగా ఆటో డ్రైవర్ తో పాటు మరో ముగ్గురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్ కొత్త లింగాల క్రాస్ రోడ్ మార్గమధ్యలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నుండి ఖమ్మం వెళ్తున్న అద్దె ఆర్టిసి బస్సు ఖమ్మం నుండి ఇల్లందు వైపు వెళ్తున్న ఆటోను వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న సింగరేణి మండలం గాదెపాడు కు చెందిన అంగన్వాడీ టీచర్ మహబూబ్, మరో మహిళ షేక్ సొందుబి ఇరువురు మృతి చెందారు. ఆటో డ్రైవర్ షేక్ సలీం ,జరపల కమల, షేక్ అలీమాలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానికులు 108లో ఖమ్మం వైద్యశాలకు తరలిం చారు. గాయపడి చికిత్స పొం దుతున్న వారిలో ముగ్గురు ఆరోగ్య పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాల ద్వారా తెలిసింది. కాగా ఈ ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్ఐ బి. సాయికుమార్, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలాన్ని సందర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇనాం భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలి

*కామేపల్లి,జూన్ 21 ప్రభాత వార్త :*

తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ కు దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఇనాం భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని లిఖితపూర్వకంగా విన్న వించారు. మండల పరిధిలోని పెంజరమడుగులో ఎస్సీ ఈనామ్ మన్యం భూములను కాపాడాలని కోరార చిప్పలపల్లి శ్రీనివాసరా వు తాసిల్దార్ దృష్టికి సమస్య ను తీసుకువెళ్లారు. దళిత భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. దీంతో తాసిల్దార్ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుపెల్లి శ్రీను, ం పడిశాల వెంకన్న, నందిగామ రాజ్ కుమార్, నకిరికంటి సంజీవరావు, రఘుపతి, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనకీలో బయటపడ్డ కేజీ 40 గ్రాముల గంజాయి



*తిరుమలాయపాలెం, (ప్రభాత వార్త)*

వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక కేజీ 40 గ్రాముల ఎండు గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నట్టుగా ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం తిరుమలాయపాలెం మండలంలోని కొక్కిరేణి క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై కూచిపూడి జగదీష్ మరియు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టగా, మోటార్ సైకిల్ పై వస్తున్న ఒక వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో ఆ వాహనాన్ని ఆపి చెక్ చేయగా అతని వద్ద సుమారు ఒక కేజీ 40 గ్రాములు ఎండు గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. అతని వివరాల కొరకు విచారించగా అతని పేరు లూనావత్ ప్రవీణ్ కుమార్,( తాజ్ ,చింటూ) అని కూడా పిలుస్తారని తెలిపాడని, ఈ గంజాయిని ఒరిస్సా రాష్ట్రం నుండి సరఫరా వరంగల్ జిల్లా మరిపెడ బంగ్లాక సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. గంజాయిని తీసుకొని వస్తున్న హీరో హెచ్ ఎఫ్ డిలక్స్ బైక్ ను, అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ ను స్వాధీనపరుచుకొని వాటిని సీజ్ చేసి అతనిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరుపరచినట్టు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. ఈ వాహనాల తనిఖీలలో ప్రసాదు, నాగేశ్వరరావు, మల్లేష్ లు పాల్గొన్నట్టు తెలిపారు.

# తల్లాడలో యోగా దినోత్సవ వేడుకలు

*తల్లాడ, జూన్ 21, ప్రభాతవార్త*

యోగా దినోత్సవాన్ని శనివారం తల్లాడ మండలంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్, డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో కార్యక్రమం జరగగా, చెరువు కట్టపై కూలీలతో ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు, ఏపిఓ కోటయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అలాగే బాల భారతి



విద్యాలయంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో యోగసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదర ప్రసాద్, హెచ్‌ఎం ఉంగరాల వెంకటేశ్వర్లు, దగ్గుల కమలాకర్‌రెడ్డి, కె. ప్రవీణ్,



కొత్తా పెద్ద పుల్లయ్య, పి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తుడుందెబ్బ అధ్యక్షుడిగా సున్నం

*దమ్మపేట రూరల్, జూన్ 21 ప్రభాతవార్త :*



ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ దమ్మపేట మండల అధ్యక్షుడిగా సున్నం శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. శనివారం మండల కేంద్రంలోని వాసవి భవన్ లో ఆదివాసి హక్కుల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు పాల్గొన్నారు. వారి సమక్షంలో తుడుం దెబ్బ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన సున్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివాసి హక్కుల చట్టాలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పోడు భూములకు సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. రెవెన్యూ భూములను ఆదివాసీలకు పంపిణీ చేయాలని అలాగే ఒకమ్యూనిటీ హాల్ స్థలం సేకరణ చేయాల్సిందిగా స్థానిక తాసిల్దారులు కోరారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు, మండల ఆదర్శ నాయకులు పాల్గొన్నారు.

## .. మూలవిరాట్టు కిరీటం నుండి పాదాల వరకు తాకిన సూర్యకిరణాలు

*రాజాపేట, జూన్ 21 ప్రభాతవార్త*

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం జ్యేష్ఠ మాసంలో విశేషమైన కట్టెకోల ఏకాదశి శనివారం రాజపేట మండలం రేణికుంట శివారులోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మహాద్భుతం నెలకొంది. వేకువ జామున అర్చక స్వాములు శ్రీ స్వామివారికి నిత్య కైంకర్యంలో విశేష పూజలు నిర్వహిస్తున్న సమయంలో భక్తజనులు శ్రీ స్వామివారి దర్శనం చేసుకుంటున్న సందర్భంలో సుమారు 6: 30 గంటల సమయం లో సూర్యకిరణాలు మూలవిరాక్టర్ శ్రీ స్వామివారి కిరీటం పై తాకుతూ క్రమేన పాదాల వద్దకు చేరుకున్నాయి. ఇట్టి సూర్యకిరణాల వెలుతురు సుమారు మూడు నిమిషములకు పైగా శ్రీ స్వామివారిని ప్రత్యేకంగా తాకడంతో ఆ సమయంలో ఆలయంలో ఉన్న భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న సమీపంలోని భక్తజనులు అధిక సంఖ్యలో హుటాహుటిన తరలివచ్చి ఇట్టి అద్భుతాన్ని కనులారా తిలకించి శ్రీ స్వామివారి నామస్మరణ చేస్తూ పులకించిపోయారు. అర్చకులు, ఆలయ నిర్వాహకులు, ట్రస్ట్ సభ్యులు ఎంతో ఆనందానికి లోనయ్యారు. గతంలో పలు సంఘటనలతో పాటు శ్రీ స్వామివారిని సూర్యకిరణాలు తాకడం లాంటి మహిమగల కార్యక్రమాలు జరిగాయి.

# నేరాలు-దారుణాలు

## సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో యోగా దినోత్సవం



*కొత్తగూడెం జూన్ 21 ప్రభాతవార్త*

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాల మేరకు శనివారం ఇక్కడ కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రి లో ఘనంగా నిర్వహించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అనేక దీర్ఘకాలిక వ్యాధులనుండి



బయటపడతామని, ఒత్తిడిని జయించి శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు యోగా దివ్య ఔషధంలా పనిచేస్తుందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ప్రధాన ఆసుపత్రి సీఎమ్ఓ కిరణ్ రాజ్ , డాక్టర్లు, నర్సులు, కార్మికులు పాల్గొన్నారు

బాబు క్యాంప్ పార్క్ నందు గురువు మనోహర్ జీ ఆధ్వర్యంలో యోగా ఘనంగా నిర్వహించారు గత 15 సంవత్సరాల నుంచి ఇక్కడ బాబు క్యాంపు పార్కు నందు ప్రతిరోజు ఉదయం 5:00 నుండి 6 గంటల వరకు మాస్టర్ మనోహర్జీ ఆధ్వర్యంలో యోగా శిక్షణ తరగతులు జరుగుతున్నాయి.

## యోగాతోనే మెరుగైన జీవన ఆయు ప్రమాణం

*కొణిజర్ల జూన్ 21 ప్రభాత వార్త :*



యోగాతోనే మెరుగైన జీవన, ఆయు ప్రమాణం అని పలువురు సూచించారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు కార్యాలయాల్లో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, పలువురు అధికారులు, అధ్యాపకులు మాట్లాడుతూ మెరుగైన మానవ జీవన విధానానికి, ఆయు ప్రమాణానికి యోగా, ధ్యానం వంటివి రోజు వారి దినచర్యలో భాగంగా ఉండాలని, దురాలవాట్లు మానుకొని మంచి ఆరోగ్య కరమైన జీవన శైలి, ఆహారపు అలవాట్లుతో పాటు దినచర్యలో భాగంగా యోగా, ధ్యానాన్ని నిత్య సాధనాలుగా అలవర్చుకొని మంచి ఆరోగ్యంతో పాటు, ఆయుప్రమాన్ని పెంచుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, కార్యాలయాల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిమ్మంపేటలో క్షుద్రపూజల కలకలం

*ములకలపల్లి, జూన్ 21 ప్రభాతవార్త*



:మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామశివారులో క్షుద్రపూజలు కలకలం సృష్టించాయి. తిమ్మంపేట పంచాయతీ గ్రామశివారులో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు కనిపించడంతో గ్రామస్థులు భయాందోళనలకు గురయ్యారు. వాహనదారులు, ప్రజలు రహదారిపై ప్రయాణం చేయాలంటే భయపడి తిరుగుప్రయాణమవుతున్నారు. ఈ ప్రాంతంలో క్షుద్రపూజలు చేయడం ఇది రెండోసారి కావడం పట్ల ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి వారిని గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదం ఇరువురికి గాయాలు

*చర్ల ,జులై 21( ప్రభాతవార్త*

)చర్ల మండలంలోని సుబ్బంపేట పంచాయతీ పరిధిలోని బిఎస్ రామయ్య నగర్ లోని చర్ల వెంకటాపురం ప్రధాన రహదారిపై అర్ టి సీ బస్ ద్విచక్ర వాహనం ఢీ కొని ఇద్దరు వ్యక్తులకు గాయాలు అయ్యాయి. చర్ల నుండి వెంకటాపురంలోని అబ్బాయిగూడెం గ్రామానికి చెందిన బొల్లి శేఖర్ జగదీష్ లకు గాయాలైయ్యాయి. వీరిలో ఒకరికి పరిస్థితి సీరియస్ గా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం భద్రాచలం వైద్యశాలకు తరలించారు.

# శివ ముత్యాలమ్మ తల్లి ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలంలోని శివ ముత్యాలమ్మ తల్లి ఆలయ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆలయ నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆలయ నూతన కమిటీ అధ్యక్షులుగా ఉంగరాల వెంకట్రావు, గౌరవ అధ్యక్షులుగా బి.హరిచంద్ర నాయక్ ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి గౌరవ సలహాదారులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఉంగరాల వెంకట్రావు మాట్లాడుతూ ... 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయ అభివృద్ధికి హరిచంద్ర నాయక్ కృషి చేశారని, భవిష్యత్తులో ఈ ఆలయ నిర్మాణానికి కమిటీ సభ్యులు భక్తుల సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వేదికపై గౌరవ సలహాదారు డాక్టర్ నానుపల్లి సత్యం, ఉపాధ్యక్షులు చిట్టి నీడి రామలింగేశ్వర రావు, కోశాధికారిగా బోళ్ళ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శిగా పద్మనాభుని రవికుమార్, గౌరవ సలహాదారులుగా కోఆర్డినేటర్గా బండారు శరత్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పసుపులేటి సత్యనారాయణ, ప్రచార కార్యదర్శిగా పసుపులేటి వెంకట్, గౌరవ సలహాదారులుగా చిన్నాల సత్యనారాయణ ,సత్యనారాయణ, ఐడి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా గంగిరెడ్డి రమణారెడ్డి, పసుపులేటి రామకృష్ణ, ఎడ్లపల్లి రామారావు,సహాయ కార్యదర్శిగా పిరెంట్ల శ్రీకాంత్ రెడ్డి, తోట శ్రీనివాస్, మా రెడ్డి శివాజీ, రాగం నిర్మలనంద, కోటగిరి ప్రమోద్ కుమార్, ఉప కోశాధికారిగా ఆశి ఈశ్వర్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జీనుగు నాగేందర్రావు, పసుపులేటి శ్రీనివాసరావు, రాజమండ్రి అచ్యుతరావు, ఉప్పులూరి సత్తిబాబు, రేపాక రాంబాబు ఎన్నికయ్యారు. పూజారిగా ఆర్.శ్రీరామ్ మూర్తి వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో వసుధ సేవలు అభినందనీయం

**-భద్రాచలం సీఐ నాగరాజు**



**భద్రాచలంటౌన్, జూన్ 21, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని భద్రాచలం సిఐ నాగరాజు అన్నారు. భద్రాచలంలో వసుధ ఫౌండేషన్ ద్వారా వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి జారీ చేసిన చెక్కులను శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచలంకు చెందిన ఎం ప్రసాద్కు రూ.5వేల చెక్కుతో పాటు శ్రావణికు రూ.10వేల చెక్కును సీఐ నాగరాజు వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజులు అందజేశారు. అదేవిధంగా పాల్వంచకు చెందిన ఎండి షఫీయాకు రూ.10,000 చెక్కును అందించారు. అనంతరం సీఐ నాగరాజు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన భద్రాచలం ఏజెన్సీలో వసుధ ఫౌండేషన్ విద్యా , వైద్య రంగాలకు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందినవారు తాము ఎదుర్కొంటున్న సమస్యను వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామరాజు దృష్టికి తేవడంతోనే ఆయన వారి పరిస్థితి గమనించి అప్పటికప్పుడు ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో సైతం వసుధ ఫౌండేషన్ ఇదే రీతిలో తమ సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

# సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**-గుగ్లోత్ రాంబాబు నాయక్**



**సారపాక, ప్రభాతవార్త :** ఈ నెల 26న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం దగ్గర జరుగుతున్న సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సేవాలాల్ సేన బూర్గంపాడు మండల అధ్యక్షుడు గుగ్లోత్ రాంబాబు నాయక్ అధ్యక్షతన సారపాక గాంధీనగర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద కరపత్రాలు ఆవిష్కరించారు. ముందుగా తండా పెద్దలు బర్మావత్ కిషన్ నాయక్, హనుమ నాయక్ ఆంగోత్ హేమ్లా నాయక్ చేతులు మీదుగా సేవాలాల్ మహరాజ్ కి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం నాయకులు మట్లాడుతూ.. భారత దేశానికి స్వాతంత్రం సిద్ధాంచి ఏడు దశాబ్దాలు గడిచిన గిరిజనలకు రాజ్యాంగ ఫలాలు నేటికీ దక్కలేదు. దానికి నిదర్శనం నేటికీ ఆర్థికంగా ,సామాజికంగా, సాంఘీక అసమానతలు, అర్ధాకలితో , హత్యాచారాలతో , ఏజెన్సీలో వైద్యం అందనిద్రాక్షగా మారి, పౌష్టికాహారం అందక రక్తహీనతతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారంటే అతిశయోక్తికాదు. ప్రతీఏటా గిరిజనులకు కేటాయిస్తున్న నిధులు గిరిజనాభివృద్ధి కేటాయించకుండా మన అభివృద్ధి ని తుంగలో తొక్కేస్తున్నారని, రాజ్యాంగ ఇచ్చిన ఫలాలు దక్కాలంటే మనమందరం సంఘటితంగా ముందుకు సాగాలని కోరుతూ హైదరాబాద్ లో జరుగుతున్న ఈ రాష్ట్ర మహాసభలో ప్రతీ గిరిజన బిడ్డ గిరిజన మేధావులు వర్గం, ఉద్యోగ సంఘాలు,ప్రతీ కార్మిక సంఘాలు, ప్రతీ రైతు సంఘాలు, ప్రతీ విద్యార్థి సంఘాలు,మహిళా సంఘాలు, వ్యాపారవేత్తలు, అందరూ పాల్గొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజ్మీర వెంకన్న నాయక్, మండల సలహాదారు అజ్మీర రాంజీ, మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్, సారపాక పట్టణ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు ఆంగోతు రఘు, బాదావత్ నాగరాజు, గుగ్లోత్ శంకర్ నాయక్,బాణోతు రంగా నాయక్, యూత్ అధ్యక్షుడు భూక్య వినోద్ ఉపాధ్యక్షుడు గుగ్లోత్ గణేష్, భూక్య పవన్, తేజావత్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మన జీవన క్రియలో మోగా ఓ భాగం కావాలి

**-ఆరోగ్యానికి ఓ మంచి ఔషధం కళాభవన్‌లో ఘనంగా యోగా దినోత్సవం**

**-శిక్షకులు మల్లాది శ్రీరామ్మూర్తి సురేష్**



**చర్ల, జూన్ 21 ( ప్రభాతవార్త ) :** మన జీవన క్రియలో యోగా ఓ బాగంగా మార్చుకోవాలని దీని వలన మానసికంగా శారీరకంగా ఎంతో ఉత్సహంతో నిత్య ఆరోగ్యంతో ఉంటారని యోగ శిక్షకులు మల్లాది శ్రీరామ్మూర్తి కీర్తి సురేష్ లు అన్నారు. ప్రపంచ 11వ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక దేవభక్తుని నందీశ్వరుడు పుష్పావతి కళాభవన్ లో శనివారం నిర్వహించిన యోగ శిక్షణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్థానిక యువత పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు. రెండు గంటల పాటు జరిగిన శిక్షణలో తాడాసనం, అర్ధచక్రాసనం, అర్ధగడి చక్రాసనం, ధనురాసనం, పద్మాసనం, ప్రాణాయమం, కలాలభాతి ఆసనం, సూర్యా నమస్కారలతో పాటు వివిధ రకాల యోగాసనం చేసారు. ఈ సందర్భంగా శ్రీరామ్మూర్తి, సురేష్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవన విదానంలో బాగస్వామ్యం చేసుకోవాలని పేర్కొన్నారు. యోగా ద్వారా శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉత్సహం కలుగుతుందన్నారు. నిత్యం సమస్యలతో సహజీవనం చేసే మానవుడు ప్రతి రోజు గంట సమయం కేటాయించి యోగా చేస్తే ఎంతో ఉపసమనం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా అనారోగ్యం దరిచేరదని, మన ఆరోగ్యం మన చేతులలో ఉండాలంటే ప్రతి ఒక్కరూ యోగాపై దృష్టిసారించాలని అన్నారు. వేల సంవత్సరాల నుండి యోగా భారతదేశంలో ప్రాచుర్యంలో ఉన్నదని, 2014 లో ప్రదానమంత్రి నరేంద్ర మోడి ఐక్యరాజ్యసమితిలో అద్భుతమైన ప్రసంగంతో యోగా గొప్పతనం గురించి వివరించారని పేర్కొన్నారు. దీంతో ప్రపంచ దేశాలు ప్రతి ఏటా జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిపుకునేందుకు అంగీకరించాయని గుర్తుచేసారు. నాటి నుండి ప్రతిఏటా యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని వివరించారు. యోగాలో పాల్గొన్న వారికి పంప్ మెకానిక్ పానెం శ్రీనివాసరావు తన సతీమణి పానెం పద్మావతి జ్ఞాపకార్థం అరటిపండు, క్యారెట్, కీరదోసను అందచేసారు.




# ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దుముమ్ముగూడెం మండలంలోని పలు చోట్ల యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు వివిధ రకాల యోగాసనాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు పాటించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఏ.వీ.రామారావు మాట్లాడుతూ .. యోగా చేయడం వలన మానసిక సమస్యలు, శారీరక ఒత్తిడి, ఆరోగ్యంలో మార్పులు, మానసిక ప్రశాంతత, స్వచ్ఛమైన గాలి పీల్చుట, వదులుట, జ్ఞాపక శక్తి మెరుగుపడుట జరుగుతుందని, ఆసరాలు వేయడం వలన కాళ్ళు, చేతులు, కీళ్ళల్లో గట్టితనం ఏర్పడి శరీర ఆకృతిలో మంచి మార్పులు సంబవిస్తాయని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా యోగా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాస్త్రీ, రమేష్, రామకృష్ణ, మైఖేల్, సత్యంబాబు, శ్రీనివాస్, కోటేశ్వరి, ప్రసన్న, చైతన్య, నర్మద, సరస్వతి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

**-చిన్నఅరుణాచలంలో**



నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నఅరుణాచలంలో యోగా దినోత్సవం సందర్భంగా పలువురు భక్తులు యోగా నిర్వహించారు. యోగా వలన కలిగే ఉపయోగాలను ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి వారికి తెలిపారు.

# ప్రగతిలో యోగా దినోత్సవ వేడుకలు



**సారపాక ,జూన్ 22 ,ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినో త్సవాన్ని పురస్కరించుకుని, స్థానిక సారపాక లోని ప్రగతివిద్యానికేతన్ నందు పాఠశాల డైరెక్టర్ సానికొమ్మ చైతన్య అధ్యక్షతన యోగా ధినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 మే లో యు ఎన్ ఓ సదస్సు లో యోగా ను అంతర్జాతీయ దినోత్సవం గా జరుపుకోవాలని దేశ ప్రధాని మోడీ కోరారు అని. అందుకు గాను 2015 జూన్21 నుండి ప్రపంచ దేశాలు యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని అన్నారు.11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "యోగ ఫర్ వన్ ఎర్త్ అండ్ వన్ హెల్త్" అనే థీమ్ తో యోగ సంగమం ను దేశవ్యాప్తంగా సామూహిక యోగా ప్రదర్శనలు జరుగు తున్నాయని, అదే విధంగా యెగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి విద్యార్థులకు వివరించారు. యోగా ట్రైనర్ శ్రావణి, శ్రీనివాస్, శ్రేయ , లావణ్య , గణేష్ , సౌజన్య యోగాసనాలు ప్రదర్శించి, విద్యార్థులతో వేయించారు. ఈ కార్యక్రయంలో పాఠశాల కో డైరెక్టర్ లక్ష్మి,ప్రసన్న ,ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పెషల్ సబ్ జైలులోని ఖైదీలతో యోగా చేయించిన జైలర్ ఉపేందర్



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** జైళ్ళ శాఖ డిజి డాక్టర్ సౌమ్య మిశ్రా ఆదేశాల మేరకు స్పెషల్ సబ్ జైల్ భద్రాచలం నందు ముద్దాయిలకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో టీచర్ మొహమ్మద్ రఫీ సూచన మేరకు వాలంటీర్ సానికొమ్ము శంకర్ రెడ్డిచే గత 12 రోజులుగా యోగా తరగతులు నిర్వహిస్తున్నారు. కాగా శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ టీచర్స్ శ్రీరామ్ శ్రీనివాస్, శ్రీ మహమ్మద్ రఫీ, వాలంటీర్ సానికొమ్ము శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముద్దాయిలతో యోగా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆసనలతో కూడిన యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో జైలు పర్యవేక్షణాధికారి జిడుగు ఉపేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం...

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్**

**- జిల్లా కోర్టులో యోగా డే వేడుకలు**




**కొత్తగూడెం లీగల్, జూన్ 21 - ప్రభాతవార్త:**

యోగ ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం కావాలని ఆయన అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో స్థానిక యోగ గురువు పిల్లి రాజేశ్వరరావు యోగాసనాలను న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగుల చేత చేయించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ సందర్భంగ మాట్లాడుతూ... దైనందిన జీవితంలో ఒత్తిడిని అధిగమించాలంటే యోగ తప్పనిసరి అని అన్నారు. ఆరోగ్య సమస్యలు లేని జీవితాన్ని గడపాలంటే మన జీవన శైలి పద్ధతులను మార్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మానసిక దృఢంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవి కుమార్, స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెందు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, పీపీ లక్ష్మీ, ఉపాధ్యక్షుడు గోపికృష్ణ, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, యోగ గురువు పిల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం నూతన కమిటీ ఎన్నిక

**కొత్తగూడెం, జూన్ 21 - ప్రభాతవార్త:**



లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా లగడపాటి రమేష్ చంద్. కార్యదర్శి కలవల చంద్రశేఖర్. కోశాధికారి శ్రీశైలం జయ కుమార్‌లు ఎన్నికయ్యారు. అనంతరం జరిగిన నూతన సభ్యుల అభినందన సన్మాన సభలో సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు, మొర్రిశెట్టి. మోహన్ రావు , వర్ధన్ రావు మాట్లాడుతూ ఎంతోకాలంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సభ్యుడిగా , కార్యదర్శిగా రెండుసార్లు సేవలు అందించిన లగడపాటి రమేష్ చంద్ ఈరోజు నూతన కమిటీకి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం శుభ పరిణామం అని ఆయన ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు లయన్స్ సేవలను విస్తృతపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు జవహర్ రెడ్డి, షేక్. దస్తగిరి, బిక్కు లాల్, చెరకు. శ్రీనివాస్, మైనేని. మోహన్ రావు , వల్లభ్దాస్ దామోదర్ దాస్, కూర. శ్రీధర్, కోనేరు. నాగేశ్వరరావు, చంద్ర మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# యోగాని జీవితంలో భాగం చేసుకోవాలి...

**- ప్రకృతి ఆశ్రమంలో యోగా డే**

**కొత్తగూడెం, జూన్ 21 - ప్రభాతవార్త:**



యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని, తద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాలను అదుపు చేసుకోవచ్చని పలువురు వక్తలు అన్నారు. శనివారం ప్రకృతి ఆశ్రమంలో అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని ఘనంగాజరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మనం శారీరకంగా బాగుంటేనే మన ఆరోగ్యం బాగుంటుంది.. మన కుటుంబం, సమాజం, ప్రపంచం బాగుంటుందన్నారు.2025 సంవత్సరానికి గాను, యోగా నినాదాన్ని ముందుకు తీసుకు వెళ్లాలంటే భూమిని కాపాడుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. యోగా వలన శరీర సమతుల్యత ఏర్పడుతుందనీ, స్వయం ప్రతిబంధక వ్యాధులు కంట్రోల్ లో ఉంటాయనీ, శ్వాసక్రియ కూడా నిలకడగా ఉంటుందన్నారు. శరీరంలో ఉన్న అవయవాల అన్నిటికీ రక్తప్రసరణ మెరుగవుతుందనీ, వెన్నెముక దృఢత్వం పెరుగుతుందనీ, నిత్యం పనుల ఒత్తిడితో సతమతమయ్యే వారి మనసుకి సాంత్వన చేకూరుతుందనీ వెల్లడించారు. సంపూర్ణ ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం, సమాజ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే యోగాని సొంతం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి అతిథులుగా పాల్గొని మాట్లాడినవారిలో.. సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, సింగరేణి రిటైర్డ్ జీఎం శనగ వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్యులు కనకరాజు, టేకులపల్లి సిడిపిఓ తార, రిటైర్డ్ సిడిపిఓ కనకదుర్గ లు మాట్లాడగా, రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ తిరుపాలు, ఆశ్రమం కో ఆర్డినేటర్, యోగ ఇన్స్ట్రక్టర్ సుగుణ రావు, ఆశ్రమం సభ్యులు కే హెచ్ ప్రసాద్, కుమార్, జంపన్న, రాజేష్, విష్ణు కుమార్ పంచార్య, రాజమణి, శివ, శోభారాణి, స్వరూప, ఉమా , పిచ్చయ్య పాల్గొన్నారు. యోగ ఆసనాలను ప్రోటోకాల్ ప్రకారం సీనియర్ యోగ మాస్టర్ రాజేంద్రప్రసాద్, సుగుణారావులు చేయించగా, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆశ్రమంలో మొక్కను నాటారు.

# ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**కొత్తగూడెం టౌన్, జూన్ 21 - ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వంద రోజులు కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ నందు ఫుడ్ కోర్టులో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క ఫుడ్ ఫెస్టివల్ లో వివిధ రకాల రుచికరమైన వంటకాలు మరియు పోషకాలు అధికంగా గలిగిన పదార్థాలను ప్రదర్శించారు. పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు, మహిళలు పాల్గొని కొనుగోలు చేశారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత గారు ,మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాజేష్గారు ,మరియు ఎ.డి.యం. సి చంద్రశేఖర్ బాబు, మెప్మా టిఎంసి బి వెంకటేశ్వర్లు ,కమ్యూనిటీ ఆర్గనైజర్స్, శాంతకుమార్,సరిత, మోలాల్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా యోగా డే వేడుకలు



**చుంచుపల్లి, జూన్ 21 - ప్రభాతవార్త:**

మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని దన్బాద్ పంచాయతీ పరిధిలో ఉన్న సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు యోగాసనాలు చేయించారు. యోగా ప్రాముఖ్యతను వివరించారు., ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతకు నివాళులు

**రుద్రంపూర్, జూన్ 21 - ప్రభాతవార్త:**



స్వరాష్ట్ర పోరాటానికి స్ఫూర్తినిచ్చి, తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంకు బాపన అనుదీప్ అన్నారు శనివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14వ వర్ధంతిని పురస్కరించుకొని చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలో పరిధిలో ఉన్న తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రాంగణంలో ఉన్నటువంటి ప్రొఫెసర్ జయశంకర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చుక్కాని.. తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహోజ్ఞాని, తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత... తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు చెప్పి జనాలను జాగృతం చేసి తెలంగాణ రాష్ట్ర సిద్ధించడానికి తన జీవితాన్నే గెటప్ చేసిన మహనీయుడని అన్నారు, తెలంగాణ జనాలను సమీకరించి వారికి తెలంగాణ జరుగుతున్న అన్యాయాన్ని వివరించి పోరాటము తో పాటు రాజకీయ సమీకరణ ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేలా చేసిన వ్యూహకర్త అని అన్నారు, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలపాటు పాటించారు ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, సిపిఐ పార్టీ రుద్రంపూర్ సెక్రెటరీ తోటరాజు, గూడెల్లి యాకయ్య, మందుల జయరాజు, మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్, సౌల శ్రీనివాస్, ఫయాజ్, కత్తి రమేష్, మునవర్, గూడెల్లి ముఖేష్, ఎన్.డి రవితేజ, గుట్ట కింద శీను, గాదం శ్యామ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీకే 5మేనేజర్ శ్యామ్ ప్రసాద్ ను సన్మానించిన గని ఉద్యోగులు

**రుద్రంపూర్, జూన్ 21 - ప్రభాతవార్త:**

అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా సి ఎండీ ఆదేశాల మేరకు పీవీకే 5 గనిలో ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో యోగాసనాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినది. గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ వారికీ వున్న యోగ విజ్ఞానంతో యోగ గురువు గా పీవీకే 5ఉద్యోగులచే యోగాసనాలు వేయించడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజర్ గారు యోగ కు వున్న ప్రాముఖ్యతను, యోగ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఉద్యోగులందరికీ చక్కగా వివరించడం జరిగినది. పీవీకే 5గనిలో ఈ ఆరు రోజులు గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ గారు యోగ గురువుగా అందరికి యోగాసనాలు నేర్పించినందుకు కృతజ్ఞతగా ఉద్యోగులందరు కలసి మేనేజర్ ను శాల్వతో సత్కరించడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమం లో గని ఉద్యోగుల తో పాటు అధికారులు, సూపర్ వైజర్లు, అన్ని యూనియన్ ల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు. చిలక. రాజయ్య, హుమాయన్, ఎస్. నాగేశ్వరావు, సకినాల సమ్మయ్య, భూక్య రమేష్, వల్లలా సాంబమూర్తి, రాంచందర్, కొమ్ము సాంబయ్య, రమణ, సంపత్, రాంబాబు, షకీల్, శివరాం, శ్రీనివాస్, దస్తగిరి, రాజేశ్వరావు,దేవ్ సింగ్, బాలాజీ, ఈశ్వరయ్య, కోటేశ్వరరావు, పవన్, సైదులు. తదితరులు పాల్గొన్నారు.



## మన ఆరోగ్యాన్ని మన శ్రేయస్సుకు విలువైనది యోగా చేయడం

**- జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ,ఇంద్రసేనారెడ్డి**

చంద్రుగొండ ప్రభాతవార్త :



మన ఆరోగ్యాన్ని మన యొక్క శ్రేయస్సుని కాపాడుకోవడంలో యోగ కీలక భూమిక పోషిస్తుందని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ ఇంద్రసేనారెడ్డి అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం, యాంటీ డ్రగ్స్ అవర్ నేన్స్ వీక్ పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ఆదేశానుసారం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జూలూరుపాడు సర్కిల్ పరిధిలోని చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొని యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. మన జీవన శైలిలో కుటుంబ పోషణ కోసం, అహర్నిశలు శ్రమిస్తూ మన శరీరాన్ని మన ఆరోగ్యాన్ని కాపాడుకోలేక పోతున్నామన్నారు. దీని ద్వారా ఎక్కువగా గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులకు గురి అయ్యి, ప్రాణాలు కోల్పోతున్నామని. వీటన్నింటినుంచి మనల్ని మనం కాపాడుకోవడం కోసం ప్రతి రోజు యోగ (వ్యాయామం) తప్పనిసరిగా చేయాలన్నారు. ఇలా చేయడం వల్ల మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ శివరామకృష్ణ, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత, జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు ఎండి వాజీద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి సృజన, ఉపాధ్యాయులు సిహెచ్ మధు, సురేష్ బాబు, సిఆర్పి సేవియా, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

ములకలపల్లి, జూన్ 21 ప్రభాతవార్త :



ములకలపల్లి మండల కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్సార్ 14వ వర్ధంతిని ప్రముఖ ఉద్యమకారుడు షేక్ నబీసాహెబ్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసిపడేలా చేసిన జయశంకర్ సార్ పలువురికి ఆదర్శప్రాయమన్నారు. తెలంగాణ ఉద్యమంలో రూపకర్తగా ముందుండి ఉద్యమాన్ని నడిపించిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు షేక్ నబీసాహెబ్ తో పాటు నునావత్ రమేష్, దొంతుల సత్యం, సున్నం రామకృష్ణ, జర్పుల రవి, కొయ్యల పెద్ద పుల్లయ్య, బేబినేని వీరయ్య, అబ్దుల్ రహీం, కోండ్రు భాస్కర్, దుబ్బా సురేష్, బానోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ పార్క్ లో ఘనంగా యోగా దినోత్సవం.

లక్ష్మీదేవిపల్లి, జూన్ 21 – ప్రభాతవార్త:



అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఉదయం కొత్తగూడెం సెంట్రల్ పార్క్ లో వాకర్స్ మిత్రబృందం ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాకర్స్ మిత్రులు అందరు కేక్ కట్ చేసి సమైక్యంగా యోగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాగిజావ ,జొన్న జావా పంపిణీ చేశారు. విద్యుత్ శాఖ జూనియర్ అకౌంట్స్ అధికారి,యోగ ట్రైనర్ అన్నవరపు శ్యాంప్రసాద్ ను ఈ సందర్భంగాశాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, జీవి, శ్రీను, హరి, ఆనంద్, బిక్షం , బాలాజీ రామకృష్ణ,కిషన్, , నాగరాజు, వీరు, మోహన్, రాజు, సాయి, శ్రీరాములు హరికృష్ణ, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- డాక్టర్ వెంకట ప్రకాష్**


చంద్రుగొండ ప్రభాతవార్త :



పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం ద్వారానే మనం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని చంద్రుగొండ మండల వైద్యాధికారి డాక్టర్ వెంకట ప్రకాష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అయ్యన్నపాలెం ఎస్సీ కాలనీలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో తిరిగి పరిసరాల పరిశుభ్రత, డ్రైడే కార్యక్రమం పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ఉండేందుకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా పిచ్చి మొక్కలు, మురుగునీరు, లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం మంగళవారం డ్రైడే కార్యక్రమంలో పాల్గొని ఇళ్లల్లో గాబుల్లో ఉన్న పాత నీరును పూర్తిగా తొలగించి కొత్తనీరును నింపుకోవాలన్నారు. ఇండ్ల పరిసరాలలో పాత టైర్లు వాడి పడేసిన కొబ్బరి బొండాలు ప్లాస్టిక్ బాటిల్స్ పూర్తిగా తొలగించాలన్నారు. ఇలా చేయడం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి కుమార్ స్వామి, సూపర్వైజర్ బుజ్జమ్మ, ఏఎన్ఎం పుల్లమ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి జి రాజేందర్, గుమాస్తా జి సారయ్య, ఆశా రుక్మిణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చాతకొండ బెటాలియన్‌లో యోగా డే

లక్ష్మీదేవిపల్లి, జూన్ 21 – ప్రభాతవార్త:





మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో 'ది హార్ట్ ఆఫన లివింగ్' వారిచే అంతర్జాతీయ యోగా దినోత్సవంను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా యోగా ట్రైనర్ ప్రమీల పాల్గొని యోగాసనాలు చేయించారు. అనంతరం కమాండంట్ మాట్లాడుతూ... మన పోలీసు ఉద్యోగ రీత్యా విధి నిర్వహణలో ఒత్తిడి నీ అధికమించిందుకు యోగ ఎంతగానో మనకు ఉపయోగపడుతుంది అని, యోగా ను ప్రతి ఒక్కరూ దిన చర్య గా మలచుకుంటే ఎంతగానో మేలు జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ డి.శ్రీనివాసరావు , ఆర్.ఐ లు, ఆర్. ఎస్. ఐ లు మరియు బెటాలియన్ పోలీసు సిబ్బంది అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.




## సొసైటీలో రైతులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, జూన్ 21 – ప్రభాతవార్త:



రైతులకు పంట రుణాల జారీలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు డిసిసిబి అధికారులను కోరారు. ఖమ్మంలో జరిగిన 127వ మహాజన సభ సందర్భంగా హాజరైన కొత్వాలతో పాటు సొసైటీ అధ్యక్షులు జిల్లా సహకార అధికారి జి గంగాధర్, డిసిసిబి సిఈఓ ఎన్ వెంకట్ ఆదిత్య లను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1/70 చట్టం కారణంగా భూమి సమస్యలు చాలా ఉన్నాయని, గతంలో తహసిల్దార్ ధ్రువీకరణ చేసిన పహాని ద్వారా ప్రతి సభ్యుని కి పంట రుణం ఇవ్వడం జరిగిందని అన్నారు. ధరణి వచ్చిన తర్వాత అనుభవదారుని పేరు లేకుండా పహానిలు వస్తున్నాయని అటువంటి రైతులకు పంట రుణాలు రెన్యువల్ చేయడం లేదని అన్నారు. దీనివలన సొసైటీలు ఇచ్చిన పంట రుణాలకు బ్యాంకు నుంచి తెచ్చిన పంట రుణాలకు వ్యత్యాసం పెరిగి సొసైటీలు నష్టపోయే ప్రమాదం ఉన్నందున డిసిసిబి నిర్ణయం తీసుకొని రెన్యువల్ చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి జి గంగాధర్, డి సి సి బి సి ఈ ఓ ఎన్ వెంకట ఆదిత్య కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, మేడేపల్లి సొసైటీ అధ్యక్షులు సామినేని వెంకటేశ్వరరావు, కొనిజర్ల సొసైటీ అధ్యక్షులు చెరుకుమల్ల రవి, పాల్వంచ సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## యోగా చేయండి - ఆరోగ్యంగా ఉండండి..

**- విద్యాశాఖాధికారి ఆనంద్**




అన్నపురెడ్డిపల్లి, జూన్ 21(ప్రభాతవార్త) :

సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాలతో అంతర్జాతీయ యోగా దినోత్సవంను అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో శనివారం నిర్వహించారు.ఫిజికల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి యోగ సాధనలు చేశారు. యోగ సాధనాలు వలన శారీరక ఆరోగ్యం, మనసుకు ప్రశాంతతా చేకుర్తోందని. ఏకాగ్రత మెరుగుపడుతోందని.యోగా సాధనలతో చాలా ప్రయోజనాలు ఉన్నాయని. అందరూ ప్రతి రోజు యోగా చేయాలని ఎంఈఓ అన్నారు.యోగా కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునంద రెడ్డి, శాంతకుమారి,వసంత,సుశీల,పద్మ,బాబురావు,వెంకటేశ్వరరావు,మోతీలాల్, పాఠశాల సిబ్బంది శ్రీనివాస్, ఖాసిం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా యోగా దినోత్సవం వేడుకలు

మధిర జూన్ 21 ప్రభాతవార్త :



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రంలో శనివారం యోగ గురువు నాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యోగాభ్యాసనాలను చేశారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో యోగ గురూజి శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా వల్ల ఉపయోగాలు, ఆసనాలు, ధ్యానం, ప్రాణాయామం జనరల్ ఎక్సర్సైజులు సూర్య నమస్కారాలు నేర్పించి యోగ యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు. గత మూడుదశాబ్దాల కాలంగా యోగ క్లాసులు ఉచితంగా నేర్పుతున్నానన్నారు. ప్రతి ఒక్కరూ రోజు యోగా అభ్యసనం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంతో పాటు మనోవైకల్యాన్ని అధిగమించవచ్చునని ఆయన పేర్కొన్నారు. యోగ డే రోజు మాత్రమే ఇలా యోగాకు గుర్తింపునివ్వడం సరైనదే అయినా రోజు యోగ డే చేసినప్పుడే సత్ఫలితాలు ఉంటాయని ఆయన వెల్లడించారు . అనంతరం యోగా సాధకులు నాళ్ల శ్రీనివాసరావు ను శాలువాతో, పూలతో ఘనంగా సత్కరించారు.

## మధిర కోర్టులో:

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మధిర సీనియర్ సివిల్ జడ్జి కోర్టు లో సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్ ప్రశాంతి , ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి దీప్తి వేముల న్యాయవాదులు యోగా అభ్యసనాలు చేసారు. అలాగే మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ విభాగాలు స్వచ్ఛంద సంస్థలు సిమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగ డే ను నిర్వహించారు.



# తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా ఎన్టీఆర్ నిలుస్తారు

- నన్నూరి నర్సిరెడ్డి
- రాయనపేటలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

బోనకల్, ప్రభాతవార్త :



తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగువారి గుండెల్లో నందమూరి తారక రామారావు చిరస్థాయిగా నిలుస్తారని తెలుగుదేశం అధికార ప్రతినిధి నన్నూరు నర్సిరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని రాయనపేట గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని టిటిడి మెంబర్, తెలుగుదేశం జాతీయ ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రవేశం కల్పించడంతోపాటు ఎన్నో సంస్కరణలతో పరిపాలన కొనసాగించి తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ నలుమూలల కీర్తింప చేసిన మహానుభావుడని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలని, ఊరూరా ఎన్టీఆర్ విగ్రహాలను ప్రతిష్టించాలని,అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు పద్మశ్రీ అవార్డును ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులుకార్యకర్తలు సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా యోగా దినోత్సవం

బోనకల్, ప్రభాతవార్త :



యోగ డే సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బోనకల్లో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ అనుములు. మోహన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యోగ ట్రైనర్ ఆత్మకూరి నాగేశ్వరరావు యోగా వల్ల కలిగే ప్రయోజనాలు విద్యార్థులకు ఏ విధంగా జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చు, యువకులు తమ శక్తిసామర్ధ్యాలను ఎలా పెంచుకోవాలో, యూత్ అంతా యోగ, మెడిటేషన్ చేయాలని తెలియజేశారు. తదనంతరం యోగాసనాలు విద్యార్థులతో వేయించడం జరిగింది. మరియు సిబ్బంది నిత్య జీవితంలో యోగా యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించినారు. తదనంతరం అధ్యాపకులు ట్రైనర్ నాగేశ్వర్ రావు గారిని



సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ ఉన్నం. రామకృష్ణ అధ్యాపకులు రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం , పద్మావతి, రమేష్,రాజేంద్ర, తిరుపతిరావు, ప్రేమ్ కుమార్ రెడ్డి, యుడిసి మదర్, జస్వంత్, బుజ్జమ్మ , అరుణ కుమారి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే ఎజెండాగా స్థానిక సంస్థల్లో సిపిఎం పోటీ

- సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు

మధిర జూన్ 21 ప్రభాతవార్త :



ప్రజా సమస్యలే ఎజెండాగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీకి సిద్ధమైందని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని బోడేపూడి భవన్ లో జరిగిన పార్టీ మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించే సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలే రాజకీయ ఎజెండాగా పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు డబ్బు మద్యం తప్పుడు హామీలు అధికారం బలంతో బూర్జువా పార్టీలు పోటీ చేస్తున్నప్పటికీ మధిర నియోజకవర్గంలో నీతివంతమైన పరిపాలన అందించడం కమ్యూనిస్టులకే సాధ్యమవుతుందని అందుకే కమ్యూనిస్టులను అధిక స్థానాల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు మాట్లాడుతూ మండలంలో సిపిఎం పార్టీ శక్తి మేరకు పోటీలో ఉంటుందని అన్నారు అందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఊట్ల శంకర్రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు మందరపు ఉపేంద్ర రావు నాయుడు శ్రీరాములు ఉద్దండ సాహెబ్ వడ్రానపు మధు చేగుండి వెంకాయమ్మ, ధనలక్ష్మి గుండ్లపల్లి రమణ, మట్టం శ్రీనివాస్, మద్దాల మహేందర్, గోపీనాథ్ ఒట్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




# లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించిన బోనకల్ విద్యుత్ శాఖ అధికారులు

బోనకల్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ప్రస్తుతం ఉన్న ట్రాన్స్ఫారంపై అధికలోడు ఉన్నందువలన నిత్యం వస్తున్న హెచ్ దగ్గులను రూపుమాపే విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారి దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్ శాఖ వారు అందించి హెచ్చుతగ్గులు వచ్చే వినియోగదారులకు నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి వారి యొక్క సమస్యను పరిష్కరించిన క్రమంలో భాగంగా ఓసి కాలనీలో మెయిన్ రోడ్ సింగల్ ఫేస్ 25 కెవి నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను వైరా డివిజన్ డిఈ. బండి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు వారు మాట్లాడుతూ దినితో రాబోయే కాలంలో ఆ ప్రాంత వాసులకు నాణ్యమైన విద్యుత్ అందించటమే విద్యుత్ శాఖ ఉంటుంది అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా సబ్ డివిజన్ ఏడిఈ. కిరణ్ కుమార్ , బోనకల్ ఏఈ. మనోహర్ ,లైన్ఇన్స్పెక్టర్ . నరసింహారెడ్డి ఇతర విద్యుత్ శాఖ సిబ్బందితోపాటు అ ప్రాంత కాలనీవాసులు, గ్రామస్తులు పాల్గొని హర్షం వ్యక్తపరిచారు.

# ఘనంగా జయశంకర్ వర్ధంతి వేడుకలు

మధిర జూన్ 21 ప్రభాతవార్త:



తెలంగాణ సిద్ధాంతకర్త తొలి,మలి దశ ఉద్యమ పునాది లో ఒకరైన ప్రొఫెసర్ జయశంకర్ దశమ వర్ధంతి ని శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం కోసం ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని దోపిడీని ప్రొఫెసర్ గా యువత తో ఉద్యమ బాటకు పునాది వేసిన మహా మేధావి నిస్వార్థ జీవి అన్నారు. మలిదశ ఉద్యమంలో మాజీ సీఎం కేసీఆర్ తో కలిసి మేధావులతో తెలంగాణ రాష్ట్ర సాధన అంతిమ లక్ష్యంగా పోరాటానికి నాంది పలికిన శక్తి ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు. నిస్వార్థ జీవితాన్ని తెలంగాణప్రజల కోసమే తన ప్రతి క్షణాన్ని ఉపయోగించిన ఆయన స్ఫూర్తిదాయకమార్గం భవిష్యత్ తరాలకు దిక్సూచి లాంటిదని లింగాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి. యన్నంశెట్టి వెంకట అప్పారావు, ఐలూరు ఉమామహేశ్వర్ రెడ్డి, ఆళ్ల నాగబాబు, దోసపర్తి సత్యంబాబు, షేక్ ఖాదర్, అబ్దుల్ ఖురేషి, పరిశ శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, గుగులోతు కృష్ణ నాయక్, వేల్పుల శ్రీనివాసరావు, నాగలవంచ రామారావు, షేక్ సైదా తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏరియాలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**- రుద్రంపూర్ ప్రగతివనంలో సామూహిక యోగ ప్రదర్శన**

**- పాల్గొన్న ఏరియా జీఎం శాలెంరాజు**

రుద్రంపూర్, జూన్ 21 – ప్రభాతవార్త: కొత్తగూడెం ఏరియాలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వము, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు యోగ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడంజరిగింది. అదే విధంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం (ఐఆర్ఎస్) దిశ నిర్దేశాలతో మన సంస్థలో కూడా ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించడానికి చేసిన ఏర్పాట్లలో భాగంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేంరాజు ఆధ్వర్యంలో అన్ని మైన్స్/ డిపార్ట్మెంట్‌లలో ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. అలాగే ఈరోజు కొత్తగూడెం ఏరియాలోని ప్రగతివనం రుద్రంపూర్‌లో భారీ యోగ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .మరియు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం



ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు, ఏరియా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ... ఈ యోగ క్యాంప్ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా రూపొందించబడ్డ ఈ శిక్షణా శిబిరాలు శారీరకమానసిక ప్రశాంతతకు, ధృఢతమును పెంపొందిం చడాన్ని తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొం దిస్తూ, ఆ ంో గ ్ య వ ం త ్ వె ై న ్ వాతావరణాన్ని కల్పించడవే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం కొత్తగూడెం



ఏరియా లోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ఉద్యోగులందరూ వారు పనిచేయు సంబంధిత మైన్స్/డిపార్ట్మెంట్ లలో నిర్వహిస్తున్న యోగా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలియజేశారు. ఉద్యోగులందరూ ఇదే స్ఫూర్తితో యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి యొక్క రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకుంటూ రక్షణతో ఈ ఆర్థిక సంవత్సరంలో మన కొత్తగూడెం ఏరియాకు



నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఉద్యోగుల ందరికీ పిలుపునిచ్చారు. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందిస్తుందని అన్నారు. అనంతరం ప్రగతివనంలోని కళ్యాణ వనంలో ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జక్కుల గట్టయ్య, ఐఎన్టియుసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ ఉపేంద్ర బాబు, ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, పద్మావతి ఖని ఏజెంట్ బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డీజిఎం(ఐఈడి) ఎన్.యోహాను, ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వర రావు, వివిధ విభాగాల అధిపతులు హరి నారాయణ, టి. సత్యనారాయణ, బి. మాధవ్, మదన్మోహన్, అనంతరామయ్య, కే.శేషశ్రీ, యు అభిలా ష్, అచ్యుతరామయ్య, డివైపిఎం హరీష్ గోవర్ధన, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి. మతీన్ హుస్సేన్, అధికారులు రాధా నాగభూషణం, ఉమామహేశ్వరి, సేవా కోఆర్డినేటర్ సిహెచ్.సాగర్, సేవా సెక్రెటరీ వై.అనిత ఇతర ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు, సేవా సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు చిట్‌ఫండ్స్

**-ఏజెన్సీలో అనుమతులు లేకుండా అక్రమ ఆర్థిక లావాదేవీలు**

**-బ్లఫ్ మాస్టర్ సినిమా తరహాలో ప్రజలకు కల్లిబొల్లి మాటలు**

**-పట్టణానికి చెందిన నిరుద్యోగులను ఉద్యోగులుగా నియమాకాలు**

**-రాత్రికి రాత్రి తట్ట .. బుట్ట సర్దుకొని ఉడాయిస్తున్న వైనం**

**-వీరి ఆగడాలకు బలవుతున్న స్థానిక ఉద్యోగులు**

**-తాజాగా భద్రాచలంలో చోటుచేసుకున్న కనకదుర్గ చిట్‌ఫండ్స్ బాగోతం**

**-కష్టమర్ల ఒత్తిళ్ళకు ఆత్మహత్య చేసుకున్న బీడీఎం ఉద్యోగి శ్రీనివాస్**

**-చిట్‌ఫండ్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొన్న మృతుడు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ఏజెన్సీ ప్రాంతంలో అమాయక గిరిజనులు, రైతులను కొందరు మాయగాళ్ళు లక్ష్యంగా చేసుకుని నిండా ముంచుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. మోసం చేసేందుకు చిట్‌ఫండ్స్ అనే పేరుతో సులువుగా బురిచి కొట్టిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కొన్ని ప్రత్యేక చట్టాలు, నియమ నిబంధనలు ఉంటాయి. కానీ అవేమీ ఈ మోసగాళ్ళకు పట్టవు. వరంగల్ వంటి పట్టణాలను ల్యాండ్‌మార్క్ చూపించి రిజిస్ట్రేషన్ చేయించి యద్దేశ్చగా ఏజెన్సీలో వీరి అక్రమ ఆర్థిక కార్యకలాపాలు సాగిస్తుంటారు. వీరు ముందుగా పట్టణంలో అడుగు పెట్టిన తరువాత పట్టణంపై పూర్తి అవగాహన ఉన్న స్థానిక నిరుద్యోగులను జాబ్ నోటిఫికేషన్ అని పామ్‌ప్లేట్‌లు కొట్టించి, అవి చూసి వచ్చిన నిరుద్యోగులను ఇంటర్వ్యూల పేరుతో ఎంపిక చేసుకుని, ప్రజలను ఏ విధంగా మభ్యపెట్టాలనే విషయంపై తర్ఫీదు ఇచ్చి ఉద్యోగు లుగా నియమిస్తుంటారు. వీరికి జీతంతో పాటు కమీషన్‌ల ఎరను సైతం వేస్తారు. దీంతో అమాయక నిరుద్యోగులు వీరి వలలో పడి ఊరిలోని ప్రముఖులు, రైతులు, వ్యాపారస్తుల చుట్టూ ప్రదక్షణలు చేసి ఎలాగైనా చిట్‌ఫండ్‌లో చిట్టీలు కట్టి చిటీపాటలు పాడే విధంగా చేసి వీరి కార్యాలయం వద్దకు తీసుకుని వస్తారు. బ్లఫ్ మాస్టర్ సినిమా తరహాలో మాటలతో కోటలు కట్టగల వారు మేనేజర్‌లుగా వ్యవహరించి మాయమాటలు చెప్పి కళ్ల ముందే డబ్బు కట్టలను చూపిస్తారు. వీరి చిట్టీలు గడువు ముగిసే సమయానికి కష్టమర్లకు మా వద్ద డబ్బులు లేవు ... ఇదిగో మాకు సంబంధించిన ప్లాట్‌లు ఉన్నాయి ... అవి తీసుకోండి ... లేదంటే మూస్కోండి ... మీకు దిక్కున్న చోట చెప్పుకోండి ... మిమ్మల్ని మాకు పరిచయం చేపించి చిట్టీ కట్టించిన ఏజెంట్లను, ఉద్యోగులను పట్టుకోండి ... మా చుట్టూ తిరిగితే మీకు ఒరిగేది ఏమీ ఉండదు ... అంటూ హుకుం జారీ చేస్తారు. లేదా కనీసం ఏజెంట్లకు, ఉద్యోగులకు కూడా తెలియకుండా రాత్రికి రాత్రే తట్టా .. బుట్టా సర్దుకొని ఉడాయిస్తారు. ఇంకేముంది తేరుకున్న కష్టమర్లు మోసపోయామని అవగతం చేసుకుని ఏజెంట్లుగా వ్యవహరించిన స్థానిక నిరుద్యోగులను పట్టుకుని చిత్రహింసలకు గురి చేస్తుంటారు.



**-తాజాగా భద్రాచలంలో చోటుచేసుకున్న కనకదుర్గ చిట్‌ఫండ్స్ బాగోతం**

భద్రాచలం పట్టణంలో వెలసిన కనకదుర్గ చిట్‌ఫండ్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ చర్ల రోడ్డులో తన కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక నిరుద్యోగులకు వల వేయగా పట్టణంలోని రిక్షా కాలనీకు చెందిన జీ.శ్రీనివాస్(34) దొరికాడు. గత నాలుగు సంవత్సరాలుగా శ్రీనివాస్ తన సాయశక్తులా కృషి చేసి కస్టమర్ల ద్వారా చిట్టీలు కట్టించారు. కాగా ఇటీవల కనకదుర్గ చిట్‌ఫండ్స్ సంస్థ జెండా ఎత్తేయడంతో శ్రీనివాస్‌ను నమ్మి చిట్టీలు కట్టిన కష్టమర్లు శ్రీనివాస్‌ను తిరిగి డబ్బులు చెల్లించాలని తీవ్ర ఒత్తిడికి గురి చేశారు. ఒత్తిళ్ళు తట్టుకోలేక శ్రీనివాస్ రిక్షా కాలనీ నందు తన నివాసంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన చుట్టుపక్కల వాళ్ళు శ్రీనివాస్‌ను తీసి ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రిలోని మార్చురీకు తరలించగా ... పట్టణ ఎస్సై స్వప్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్రీనివాస్ మృతికి కారణం కనకదుర్గ చిట్‌ఫండ్స్ కంపెనీనే అని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. ఆ సూసైడ్ నోట్‌లో ఈ విధంగా పేర్కొని ఉంది....



శ్రీనివాస్ ఫైల్‌ఫోటో

నేను గత నాలుగు సంవత్సరాలుగా కనకదుర్గ చిట్‌ఫండ్ ప్రైవేటు లిమిటెడ్ (బీడీఎం)గా పనిచేశాను. చాలా మంది కష్టమర్లను ఇందులో చేర్పించాను. కొంతమందికి అందులో ఎన్నో ఇబ్బందులు పడి మరి డబ్బులు చెల్లించేలా చూసాను. కానీ చిట్‌ఫండ్స్‌ను రాత్రికి రాత్రే మూసేసారు. బ్రాంచ్ మేనేజర్ సైతం మిమ్మల్ని ఎవరు తీసుకువచ్చారో వారినే అడగండి ... మాకు ఎటువంటి సంబంధం లేదని భద్రాచలం వదిలి వెళ్ళిపోయాడు. కష్టమర్లు నన్ను చాలా ఇబ్బందులు పెట్టారు. అయినప్పటికి నన్ను నమ్మి వచ్చిన కష్టమర్లకు ఏదో ఒక విధంగా కొంతమందికి కొంత సర్దుబాటు చేశాను. కానీ మా చిట్టీలు గడువు పూర్తి అయ్యి రెండు సంవత్సరాలు అయ్యింది కదా అంటూ నన్ను నిలదీశారు. నలుగురిలో బెదిరించి నన్ను రోడ్డు మీదకు లాగి నా పరువు తీసారు. మరో ఐదు రోజుల్లో మిగిలిన మొత్తం చెల్లించాలని భయపెట్టారు. నేను వాడుకున్న డబ్బులు అయితే ఏదో విధంగా ఇచ్చే వాడిని, కంపెనీకు కట్టిన డబ్బులకు నేను ఎలా బాధ్యుడిని... దయ చేసి చిట్‌ఫండ్స్ వలన మరెవరూ బలి అవకూడదని, ఈ ఘటనకు కారణమైన చిట్‌ఫండ్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని... ఇదే నా మరణ వాగ్మూలం అని పేర్కొని ఉంది.

**-సంబంధిత అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలి**

ఏజెన్సీ ఏరియాల్లో అనుమతులు లేకపోయినా వీరి అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కార్యకలాపాలకు పాల్పడుతూ, అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఇటువంటి చిట్‌ఫండ్ వ్యాపారస్తులపై సంబంధిత అదికారులు ఒక ప్రత్యేక కమిటీని వేసి వీరి ఆటలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. ఎక్కడి నుంచో వచ్చి ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని, అందులో స్థానికులనే ఉద్యోగులుగా నియమించి చిట్టీ పాటల పేరుతో డబ్బులు వసూలు చేసి .. అనంతరం డబ్బు మూటలతో ఉడాయిస్తున్నారని, కానీ అందులో పని చేసిన స్థానికులు ఏం చేయాలో తెలియక .. ఎటు వెళ్ళలేక నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొంటున్నారు. శనివారం జీ.శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# పోలీసు హెడ్ క్వార్టర్స్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం





క్రైమ్ ఖమ్మం జూన్ 21 ప్రభాతవార్త : ఖమ్మం నగరంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు పర్యవేక్షణలో అడిషనల్ డీసీపీ లాండ్ ఆర్డర్, కె ఆర్ కె ప్రసాదరావు యోగాను ప్రారంభించి యోగ ఆవశ్యకతను వివరించారు, ఒత్తిడిని దూరం చేస్తూ మానసిక ఆనందాన్ని శారీరకంగా దృఢంగా మార్చే దివ్య ఔషధమే యోగా అని బోధించారు, యోగ అనేది ,భారతదేశంలో ఉద్భవించిన ,పురాతన భౌతిక మానసిక, ఆధ్యాత్మిక ,అభ్యాసమని పేర్కొన్నారు, యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని శ్వాస వ్యాయమాలతో కూడుకొని ఉంటుందన్నారు, మానవుల్లో ఉన్నటువంటి ఒత్తిడిని ఆందోళన తగ్గించి, నిరాశ నిస్పల నుండి, బయటకు తీసుకు రావడానికి ఉపయోగపడుతుందన్నారు, వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే, ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపు కుంటున్నామని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ,ఏ, ఆర్ ,కుమార్ స్వామి, ఏసీపి ,ఏ, ఆర్, సుశీల్ కుమార్, నరసయ్య, ఆర్, ఐ, లు, కామరాజు, శ్రీశైలం, నాగుల్ మీరా, ఇన్స్పెక్టర్లు మోహన్ బాబు, స్వామి, శ్రీహరి, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ఖమ్మం కల్చరల్ జూన్ 21 ప్రభాతవార్త:



ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్య ంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘ నంగా నిర్వహించారు . తనువు , మనస్సు ను , ఏకం చేసే సాధనమే యోగా అని అన్నారు . ప్రశాంతమైన నిద్ర కోసం , ఒత్తిడిని తగ్గించడం కోసం , అలాగే రక్తప్రసరణను మెరుగుపరిచే విపరీత కరని , నాడీ వ్యవస్థను శాంతపరిచే శవాసనం , మనసును ప్రశాంత ఉంచడానికి తప్పనిసరిగా యోగాను చేయాలని అన్నారు . ఆర్ట్ ఆఫ్ లివింగ్ సమస్త ఇప్పటివరకు బెటాలియన్ సత్తుపల్లి 300 మందికి , సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో 600 మందికి , ఖమ్మం సబ్ జైల్ 400 మందికి , ఖమ్మం కోర్టు 100 మందికి , నిర్మల హృదయ స్కూల్ 300 మందికి , త్రివేణి స్కూల్ 250 మందికి , చిమ్మపూడి గవర్నమెంట్ స్కూల్ 150 మందికి , కోయచిలుక గవర్నమెంట్ స్కూల్ 150 మందికి , గొల్లపాడు గవర్నమెంట్ స్కూల్లో 75 మందికి అనేక రకాల యోగాసనాలు నేర్పించి వాటి వల్ల ఉపయోగాలను తెలియజేశారని పేర్కొన్నారు . సాయిబాబా ధ్యాన మందిరము వీడియోస్ కాలనీ లో జూన్ 24 నుండి 29 వరకు 2025 హ్యాపీనెస్ ప్రోగ్రాం కలదు అని ప్రతిరోజు ఉదయం 5:30 నుండి 8.00 వరకు ఆర్ట్ ఆఫ్ లీవింగ్ టీచర్స్ వెంకట్ , శ్రీనివాస్ రెడ్డి , చైతన్య కిషోర్ , మమతా , బ్రహ్మం మరియు వాలంటీర్స్ వెంకట్ రెడ్డి , లక్ష్మణ్ , గోపాల్ రావు లు నిర్వహిస్తున్నారని కావున అందరూ సద్వినియోగం చేసుకోవాలి కోరారు .

## మాంట్ ఫోర్ట్ హై స్కూల్ గుట్టల బజార్ లోని అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఖమ్మం కల్చరల్ జూన్ 21 ప్రభాతవార్త:



మాంట్ ఫోర్ట్ హై స్కూల్ గుట్టల బజార్ లోని అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . 5000 సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్నజ్ఞానము యొక్క అంతర్భాగము . చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము , కేవలంకొన్ని శారీరిక కదలికలు (ఆసనాలు) ఇంకా శ్వాస ప్రక్రియ అని మాత్రమే అనుకుంటారు . కానీ నిజానికి మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయిక . యోగాతో ప్రశాంతత , విశ్రాంతి లభించడమే కాక మానసిక ఆరోగ్యమూ మెరుగవుతుంది . స్థిరమైన యోగాసనాల వల్ల శరీర అవయవాలకు , మనసుకు మధ్య సమన్వయం మెరుగై... ఏకాగ్రత పెరుగుతుంది . విద్యార్థులు రోజూ యోగా చేస్తే జ్ఞాపకశక్తి మెరుగై ... మెదడు చురుగ్గా పని చేస్తుంది . యోగాసనాల వల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది , శరీరం నుంచి వ్యర్థాలు వేగంగా బయటకు వెళ్లిపోతాయి , శారీరకపరమైన సాధనలతో కండరాలు దృఢంగా తయారవుతాయి , ప్రవర్తనలో మార్పు వస్తుంది , అతిగా తినాలని కానీ , చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా కాపాడుతుంది , సాధకునికి స్వీయ క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ , వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జోస్ ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## గీతాంజలి విద్యార్థులను అభినందించిన డీఈవో

ఖమ్మం విద్యా విభాగం జూన్21, ప్రభాత వార్త: ఖమ్మం శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి స్కూల్ విద్యార్థులు పదో తరగతిలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. శనివారం గీతాంజలి పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో డీఈవో సామినేని సత్యనారాయణ పాల్గొని 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించిన డి. బిందు ప్రియా ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని, తల్లిదండ్రుల ఆశయాలను వారి ఆకాంక్షను నిలబెట్టే విధంగా ఉండాలని, అటువంటి లక్ష్యాన్ని గీతాంజలి పాఠశాల విద్యార్థిని సాధించడం అభినందనీయమని అన్నారు. ప్రతి విద్యార్థి కూడా తమ లక్ష్యాన్ని నెరవేర్చే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు, డైరెక్టర్లు టి. పద్మ, టి. అరుణ్, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరోగ్యానికి యోగ అవసరం : మేయర్

ఖమ్మం కార్పొరేషన్ జూన్ 21 ప్రభాత వార్త



యోగా దినోత్సవం సందర్భంగా నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు శనివారం జిల్లా యువజన క్రీడల శాఖ, ఆయుష్ డిపార్ట్మెంట్, ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి యోగ ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఖమ్మం నగరంలో 25 యోగ సెంటర్లను కలుపుకొని సంయుక్తంగా "ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య" గా ఏర్పాటు చేసినారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు మన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు.. ఇది మన తో, ప్రకృతితో ఏకత్వం అనే భావనను కనుగొనే మార్గం" అని అన్నారు. ప్రజలందరూ "యోగ" ని అలవాటు చేసుకొని అభివృద్ధి సాధించాలని. అన్నారు. అనంతరం ఖమ్మంలోని 25 యోగ సెంటర్ల గురువులను సత్కరించారు. మరొకసారి11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, సిద్ధార్థ యోగ విద్యాలయం కొండపల్లి రామచంద్రయ్య, డి ఎం హెచ్ ఓ, ఆయుష్ డిపార్ట్మెంట్, సునీల్ రెడ్డి, డివైస్ ఎస్ఓ, సిద్ధార్థ యోగ విద్యాలయం,కోదండ రావు,ఖమ్మం వర్తక సంఘం భవనం,డీసీహెచ్ నాగేశ్వరరావు, గోళ్ళపాడు ఛానల్,బి.వి.ఆర్.కె శ ర్మగురుదక్షిణ ఫౌండేషన్,రమేష్ వర్త మాన్ యోగ జమ్మి బండ రోడ్డు శ్రీరామ్ హిల్స్ ఓ. వరలక్ష్మి, ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య, (కేవైడీఎస్) ఖమ్మం కన్వీనర్ : వంజాకు లక్ష్మీనారాయణరావు, కోకన్వీనర్: కాశిన ఆనంద్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కోర్టు ఆవరణంలో యోగా దినోత్సవం

### ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ సత్కారం

ఖమ్మం లీగల్ జూన్ 21 ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా కోర్టు ఆవరణలో శనివారం 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘన ంగా జరుపుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ రాజగోపాల్ హాజరయ్యారు, యోగ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను శాలవులతో సత్కరించారు, అనంతరం వారందరికీ రాగిజావను అందించారు, జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరావు పలువురు న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు,

## జయశంకర్ ఒక స్ఫూర్తి... ఒక మార్గ దర్శి

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు,,

ఖమ్మం లీగల్ జూన్ 21 ప్రభాత వార్త :



తెలంగాణ ఆసయా సాధన కోసం దివంగత ప్రొఫెసర్ జయశంకర్ ఒక స్ఫూర్తి ఒక మార్గదర్శకులని ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరావు అన్నారు, శనివారం జిల్లా కోర్టులో జయశంకర్ 14వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ జయశంకర్ మన మధ్య లేకపోయినా ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో కంకణబద్ధులు కావాలని ఆకాంక్షించారు, ఒక చైతన్య స్ఫూర్తి తో ఆయన చూపుల త్యాగం నిబద్ధత శాస్త్రీయ దృక్పథం అందరికీ ఆదర్శం అన్నారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు న్యాయవాదులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు,

## న్యూఇరా లో యోగా దినోత్సవ వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం జూన్21, ప్రభాత వార్త: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స న్యూఇరా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు యాజమాన్యం ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రపంచానికి భారత్ అందించిన అద్భుతాలలో యోగా ఒకటి. మనిషి మానసిక, శారీరక ప్రశాంతతకు, ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుంది. అందులో భాగంగా యోగ డే వేడుకలు న్యూఇరా పాఠశాలలో వేడుక గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఐ.వి.రమణారావు , డైరక్టర్, డాక్టర్ పి. భూమేశ్వరరావు , యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ, యోగా చేయడం వల్ల ఎన్నో రకాల దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని, యోగ వల్ల శారీరక మానసిక ప్రశాంతత లభించటంతో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. మానసిక పద్ధతులలో శ్వాస వ్యాయామాలు లేదా "ప్రాణామాయం" మనస్సు ను క్రమశిక్షణ లో ఉంచడానికి ఉపయోగపడుతుంది అని అన్నారు.



# యోగాతో నూతనోత్సాహం

- యోగాసనాలు ఆరోగ్యానికి సోపానాలు
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్.



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :**



ప్రతిఒక్క యోగాసనం ఆరోగ్యానికి సోపానమని, యోగా నూతనోత్సాహాన్ని పెంచుతుందని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్. అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ఆవరణంతో పాటు మైన్స్, డిపార్టుమెంట్స్‌లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతీ సంవత్సరం సింగరేణి సంస్థ అన్ని ఏరియాల్లో యోగాడేను నిర్వహిస్తుందని, అంతేకాకుండా యోగా సాధనవలన కలిగే ప్రయోజనాలపట్ల ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు అవగాహన కల్పిస్తుందన్నారు. యోగా సాధన వలన ఎన్నోరకాల జబ్బులు నయం చేసుకోవచ్చునని శాస్త్రీయంగా నిరూపించబడిందన్నారు. యోగా సాధన శారీరక రుగ్మతలన్నింటినీ దూరం చేస్తుందన్నారు. ప్రతీరోజు ఒక గంట సమయాన్ని యోగాకు కేటాయించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. తొలుత యోగా ప్రతిజ్ఞ చేయించి యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(ఐఈడీ) సీతా రాంబాబు, సీఎంవోఏఐ ఏరియా సెక్రటరీ మధన్ నాయక్, డీజీఎం (పర్చేజ్) ప్రవీన్‌కుమార్, ఎస్ఈ పాత్రుడు, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, యోగా గురువు సాంబశివరావు, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్, నాగరాజు, ప్రవీన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగం అదృష్టం

- తల్లిదండ్రులను ఏలోటూ రాకుండా చూసుకోవాలి
- మణుగూరు ఏరియాలో 11మందికి కారుణ్యనియామక పత్రాలు
- ఏరియా జీఎం దుర్గం రామచందర్



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :**

సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం గొప్ప అదృష్టమని, ప్రత్యక్షంగా సింగరేణి ఉద్యోగులు సంస్థ అభివృద్ధి, పరోక్షంగా రాష్ట్ర ప్రగతికి దోహదపడతారని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో 11మంది అభ్యర్థులకు కారుణ్యనియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ఏరియాలో 11మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేయడం జరిగిందని, ఇందులో 9మంది యువకులు, ఇద్దరు మహిళలు ఉన్నారని అన్నారు. ఎంతో నిబద్ధతతో ఉద్యోగం చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు. బిడ్డల భవిష్యత్ ముఖ్యమని తల్లిదండ్రులు మీకు ఉద్యోగాలు ఇచ్చి అవకాశం కల్పించారని అన్నారు. తల్లిదండ్రుల గొప్ప మనసును స్ఫూర్తిగా తీసుకొని సక్రమంగా డ్యూటీలు చేసి, రక్షణ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సంస్థ పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. తమ ఉజ్వలభవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఇంత గొప్ప అవకాశం కల్పించిన తల్లిదండ్రులను ఏలోటూ రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, సీఎంవోఏఐ ఏరియా సెక్రటరీ మధన్ నాయక్, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులను అరికట్టాలి

-మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం జేఏసీ నాయకులు



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :**

ప్రతి ప్రైవేట్ స్కూల్లో అధిక ఫీజులు వసూళ్ల చేస్తున్నారని, తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని విద్యాశాఖ అధికారులు తక్షణమే అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం జేఏసీ నాయకులు అన్నారు. శనివారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. స్కూల్స్ యాజమాన్యం సూచించిన షాపుల్లోనే బుక్స్, డ్రస్‌లు, పిల్లల తల్లిదండ్రులు కొనుగోలు చేయాలని వత్తిడి చేస్తున్నారని సరైన పద్ధతి కాదన్నారు. తల్లి దండ్రుల నుంచి అధిక ఫీజులు వసూళ్ల చేసే స్కూల్స్‌పై ఎక్కువ ధరలకు బుక్స్ అమ్ముకాలు జరిపే షాపులపై స్థానిక. జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు వీరంకి వెంకట్రావుగౌడ్, నాగారాపు సతీష్‌కుమార్, పెనుగొండ సాంబశివరావు, పొదిల వీరబాబు, పెనుగొండ రవికుమార్, దామెర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో యోగా ర్యాలీ

-ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం, డీఎస్పీ రవీంద్రారెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :**

మణుగూరు పట్టణంలో శనివారం అంతర్జాతీయం యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఒలింపిక్ అసోషియేషన్ ఆధ్వర్యంలో యోగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. యోగా సాధన వలన ఎన్నోరకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. యోగా సాధనతో శారీరక రుగ్మతలన్నింటినీ దూరం చేస్తుందన్నారు. ప్రతీరోజు ఒక గంట సమయాన్ని యోగాకు కేటాయించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సీఐ నాగబాబు, ఎస్సై రంజిత్, జిల్లా ఒలింపిక్ అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**పినపాక ప్రభాతవార్త, జూన్ 21:**



మండల పరిధిలోని ఏల్చిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొప్పుల చిన్నక్క అనారోగ్య కారణంతో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం తన వంతు సహాయంగా నగదును అందజేశారు. అదే గ్రామానికి చెందిన గుగ్గిల ఎల్లయ్య ఆరోగ్యం గురించి తెలుసుకొని తన హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం నగదును అందజేశారు.

# ఘనంగా జయశంకర్ వర్ధంతి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :**



మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత మండల. పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్‌లు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దర్శనాల శ్రీను, ఎడవల్లి వెంకటయ్య, అక్కి నర్సింహారావు, వేర్పుల సురేష్, బోశెట్టి రవి, గుర్రం సృజన్, బూర్గుల సంజీవరావు, రామకోటి, రంజిత్, వీరన్న బాబు, బర్ల సురేష్, సకిని బాబూరావు, అప్పాజీరావు, సతీష్, ఏడుకొండలు, రామారావు, శంకర్, శ్రీనివాస్, నరసయ్య, గోవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌ల విలేజ్ విజిట్

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :**

మణుగూరు బుగ్గ గ్రామంలో మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం విలేజ్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు సీఐ పాటి నాగబాబు మాట్లాడుతూ అభివృద్ధిని అడ్డుకునే అసాంఘీక శక్తులకు సహకరించవద్దన్నారు. కొత్తగా గ్రామంలోకి ఎవ్వరూ వచ్చినా వెంటనే సమాచారం అందజేయాలన్నారు. ముఖ్యంగా మావోయిస్టులకు సహకరించవద్దన్నారు. ప్రధానంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. యువత చదువుపైనే దృష్టిపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రంజిత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నివాస గృహాలను క్రమబద్ధీకరించాలి

**ఇల్లందు, అర్బన్, జూన్ 21, ప్రభాతవార్త:**

ఇల్లందు మున్సిపల్ పరిధిలో నివాస గృహాలను క్రమబద్ధీకరించాలని శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సింగరేణి గెస్ట్ హౌస్ లో ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం, దేవతల ప్రతిమలు, వినతిపత్రం అందజేశారు. 2017లో జిఓ యంఎస్ నెంబర్ 224కు అనుసంధానంగా 2005లో జారీ చేసిన జిఓ యంఎస్ నెంబర్ 373 ఉత్తర్వులను అమలు చేసి పట్టణ ప్రజల నివాస గృహాలను క్రమబద్ధీకరించాలని కోరారు. బొగ్గు గనుల త్రవ్వకాల ప్రారంభంలో ఇల్లందులో ఏర్పాటు చేసుకున్న నివాస గృహాలు క్రమబద్ధీకరణకు నోచుకోక ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా అప్పటి మున్సిపల్ పాలకవర్గం నివాస గృహాలకు క్రమబద్ధీకరణ కోసం అప్పటి ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ప్రాంతాలలో నివాస గృహాల క్రమబద్ధీకరణ కోసం 2005 లో జిఓ యంఎస్ నెంబర్ 373 తో ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ జిఓలో ఇల్లందు పట్టణంలోని నివాస గృహాల క్రమబద్ధీకరణ అంశాన్ని విస్మరించడం జరిగిందన్నారు. అనంతరం 2017లో జిఓ యంఎస్ నెంబర్ 224తో అప్పటి, ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో తమ పాలకవర్గం ప్రభుత్వానికి వివరించడం వల్ల



సుమారుగా 8 వేలకు పైగా నివాస, కమర్షియల్ గృహాలు రెగ్యులేషన్ కోసం అనుమతించడం జరిగిందన్నారు. కొందరు దరఖాస్తులు చేసుకోగా, మరికొందరికి సమాచారం లోపంతో దరఖాస్తు చేసుకోలేకపోయారని పేర్కొన్నారు. 2020లో ధరణి, చెరువుల పూడికతీత పనుల వల్ల సర్వేయర్లపై పని భారం పెరగడంతో సర్వేలు నిలిచిపోయి నేటికీ పట్టాలు జారీ చేయలేదని వివరించారు. ఇల్లందు పట్టణంలోని నెలకొన్న గృహాల క్రమబద్ధీకరణ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పట్టాలు వచ్చేలా చొరవ చూపాలని కోరారు. పై సమస్యలను విన్న మంత్రి సనుకులంగా స్పందించి ఇల్లందు పట్టణంలో నివాస గృహాల క్రమబద్ధీకరణ కోసం తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ తెలిపారు.

# వసతి గృహాలను సందర్శించిన ఐటీడీఏ పీవో రాహుల్

**పాల్వంచ, జూన్ 21 – ప్రభాతవార్త:**

గిరిజన సంక్షేమ శా ఖ పాఠశాలలు, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు సెలవులు ముగించుకొని అందరూ పాఠశాలలకు చేరుకునేలా సంబంధిత హెచ్ఎంలు వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వారి యొక్క ఆరోగ్య స్థితిగతులు పరీక్షించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు పాల్వంచ లోని పోస్ట్ మెట్రిక్ బాలికల పాఠశాల,గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. పాఠశాలల్లోని హాస్టల్లోని గదులు డార్మెట్రీ, డైనింగ్ హాల్, బాత్రూమ్స్, వంటగది, వసతి గృహాలలోని పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు ముగించుకొని విద్యార్థిని, విద్యార్థులు అందరు పాఠశాలలకు వచ్చే విధంగా సంబంధిత హెచ్ఎంలు వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,సోమవారం నాటికి 100 శాతం పిల్లలందరూ వారి ఇన్స్టిట్యూషన్ లో ఉండాలని, పిల్లలు రాగానే తప్పనిసరిగా పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. పరిసరాల చుట్టూ శుభ్రం చేయించాలని, డ్రైనేజీలు, బాత్రూములు, అన్ని శుభ్రంగా ఉంచి పిల్లలకు సురక్షితమైన మంచినీరు సరఫరా అయ్యేలా చూడాలని, నూతన మెనూ ప్రకారం తప్పనిసరిగా వారికి ఆహారం అందించాలని, వసతి గృహాలలో ఏమైనా రిపేర్లు ఉంటే వెంటనే ప్రతిపాదనలు తయారుచేసి తనకు సమర్పించాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు మాత్రము ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత వార్డెన్ పై



ఉందని, వారం రోజులు పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులను సంబంధిత ఏఎన్ఎంలు గమనిస్తూ ఉండాలని, ఎవరైనా అస్వస్థత గురి అయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికారమైన ఆహారం అందించాలని అన్నారు. అనంతరం పిల్లలతో మాట్లాడుతూ వేసవి సెలవులకు సొంత ఊర్లకు వెళ్లి వచ్చినందున ప్రస్తుతం వాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే వార్డెన్ కు తెలియజేయాలని, చదువు పట్ల మాత్రం నిర్లక్ష్యం వహించకుండా ఇప్పటినుంచే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారో ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మెట్రిక్, ఎస్ టి బి హెచ్ హాస్టల్ వార్డెన్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హెడ్డాఫీస్‌లో ఘనంగా ll వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కొత్తగూడెం, జూన్ 21 – ప్రభాతవార్త:**

భారత ప్రభుత్వము, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయములో అధికారులు, ఉద్యోగులు అందరితో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంస్థ డైరక్టర్ (ఈ ఎం) డి.సత్యనారాయణ రావు, విశిష్ట అతిథులుగా జిఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సిఎంఓఏఐ జాయింట్ సెక్రటరీ ఏ.హరి ప్రసాద్‌లు పాల్గొన్నారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ... మన భారతదేశంలో పుట్టినటువంటి యోగా అంతర్జాతీయంగా గుర్తించబడి మానవాళికి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగ పడుతుంది అని, యోగాని అన్ని దేశాలకు విస్తరించాలనే ఉద్దేశం తో ప్రతీ సంవత్సరం జూన్, 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ వ్యాప్తముగా యోగా ఒక ధరిత్రి కోసం, ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం అనే నినాదం తో నిర్వహించుకుంటున్నామని దీని ద్వారా ప్రతీ వ్యక్తి యొక్క ఆరోగ్యం, దాని వల్ల కుటుంబం, కుటుంబం వల్ల సమాజం అందరూ శారీరకముగా, మానసికముగా బాగుంటారని అన్నారు. గత 11 సంవత్సరాలుగా సింగరేణి సంస్థ యోగాకు పూర్తి సహకారం అందిస్తూ ప్రోత్సహిస్తోందని, దీని కొరకు ప్రత్యేకముగా బడ్జెట్ ను కూడా కేటాయించి యోగాను నిరంతరాయంగా ఆచరించడం కోసం యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని, కార్మికులు కూడా యోగాను



ఆచరిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని వారు పిలుపునిచ్చారు. ఈ యోగా ఆచరణతో వ్యక్తిగత ఆరోగ్యంతోపాటు పని సామర్థం మెరుగవుతుందని, తద్వారా ఉద్యోగుల కుటుంబాలకు, కంపెనీకి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. యోగా వల్ల బీపీ, మధుమేహం వంటివి నియంత్రణలో ఉంటాయని, ముఖ్యంగా ఎక్కువ సేపు కూర్చుని పనిచేసే ఉద్యోగులు, పని ఒత్తిడికి గురి అయ్యేవారు రోజుకు కనీసం 30 నిమిషాలపాటు యోగా సాధన చేయడం వల్ల పూర్తిస్థాయి ప్రయోజనం పొందుతారన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా అందరూ కలిసి యోగా ప్రతిజ్ఞ స్వీకరించి సామూహిక యోగాసనాలు వేశారు. ఇంకా ఈ కార్యక్రమం లో జిఎం(స్టోర్స్) పి.ఎలిశా, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ మరియు కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, ఉద్యోగులు, ఉద్యోగులు, యోగా మాస్టర్లు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# రొంపేడు ఆశ్రమ పాఠశాలలో యోగా దినోత్సవం..

**ఇల్లందు టౌన్, జూన్ 21, ప్రభాతవార్త:**



11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు మండలం రొంపేడులో ఆశ్రమ బాలికల పాఠశాలలో శనివారం యోగా కార్యక్రమాన్ని ఆయుర్వేద వైద్యురాలు గడిపల్లి విజయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగ సాధన వల్ల శరీరం దృఢంగా, మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ప్రతిరోజూ యోగా చేయడం వల్ల అనేక రుగ్మతల నుండి విముక్తి పొందవచ్చు అని తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగాసనాలు ప్రదర్శించారు. అనంతరం డాక్టర్ విజయశ్రీ స్వయంగా విద్యార్థులకు యోగా సాధనను ప్రాక్టికల్‌గా, వినూత్నంగా నేర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ, యోగ రమేష్, ఫార్మసిస్ట్ శ్రీనివాస్ రావు, విజయలక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షం కారణంగా రద్దు అయిన మంత్రి సభ..

**ఇల్లందు, జూన్ 21, ప్రభాతవార్త:**

పట్టణంలోని జెకె కాలనీ వద్ద సింగరేణి స్కూల్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బహిరంగ సభ వర్షం కారణంగా శనివారం రద్దయింది. సాయంత్రం జరగనున్న బహిరంగ సభకు ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అయితే అకస్మాత్తుగా వర్షం పడడంతో ప్రజలు వెనుతిరిగారు. అనంతరం గ్రౌండ్ కు చేరుకున్న మంత్రి కొద్దిసేపు ఉండి వెళ్ళి పోయారు.

# యోగ ఆధ్యాత్మిక సమాహారం

**- జడ్జి చంద్రికా రెడ్డి**

**ఇల్లందు టౌన్, జూన్ 21, ప్రభాతవార్త:**

యోగా అనేది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సమాహారమని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్ర రెడ్డి అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది శరీరానికి, మనసుకు, ఆత్మకు సంబంధించి సామరస్యాన్ని సాధించడానికి యోగ ఉపయోగపడుతుందన్నారు. యోగాలో ఆసనాలు, శ్వాస వ్యాయామాలు, ధ్యానం వంటివి ఉంటాయన్నారు. యోగ చేయడం వలన శ్వాసను నియంత్రించుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి ఏకాగ్రత మెరుగవుతుందన్నారు. ధ్యానం ద్వారా మనసు ప్రశాంతంగా ఉండడంతో పాటు శాంతిని పొందవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరు యోగాను ఆచరించి ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, యోగా గురువు వెంకటేశ్వర్లు, న్యాయవాదులు ధనుంజయరావు, కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు తదితరులు ఉన్నారు.



## యోగ మానసిక వికాసానికి తోడ్పడుతుంది...

**- అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ ఆధ్వర్యంలో యోగ..**

దమ్మపేట రూరల్ జూన్ 21 ప్రభాతవార్త :



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దమ్మ పేట ప్రాజెక్టు పరిధిలోని మల్లారం సర్కిల్ దమ్మపేట వన్ అంగన్వాడీ కేంద్రంలో ప్రాజెక్టు అధికారిని హేమసత్య ఆధ్వర్యంలో శనివారం యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రానికి హాజరైన సర్కిల్ సూపర్వైజర్ సాలమ్మ అంగన్వాడి తల్లులు, పిల్లలు, టీచర్లు చే పి ఓ హేమ సత్య యోగసనాలు చేపించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ యోగాసనాలు చేయడం వలన వారి యొక్క జ్ఞాపక శక్తి రెట్టింపు అవుతుంది వారిలో ఏక సంగ్రహ శక్తి ఏర్పడుతుందని అన్నారు. అలాగే శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు మానసిక వికాసానికి యోగ తోడ్పడుతుందని పిఓ హేమ సత్య తల్లులకు పిల్లలకు టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ సూపర్వైజర్ సాలమ్మ అంగన్వాడి టీచర్లు చక్రపు సుమతి, గోళ్ళ సీతారావమ్మ, శాంతి, బేగం, అలివేలు, హేమ సుందరి,గౌసియా, తల్లులు పిల్లలు హాజరైన వారిలో ఉన్నారు.

## బుద్ధ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

దమ్మపేట రూరల్ జోన్ 21 ప్రభాతవార్త :



మండల పరిధిలోని రంగువారి గూడెం గ్రామానికి చెందిన పెద్ద స్వాముల కుమార్తె అనారోగ్యంతో మృతి చెందింది. నిరుపేద కుటుంబం కావడంతో బుద్ధి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియల నిర్వహించారు. బుద్ధ సేవా ట్రస్ట్ సభ్యులు అజీమ్, అబ్బులు మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుపతిరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

అశ్వారావుపేట రూరల్, జూన్ 21 ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సర్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లోని జయశంకర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నాయకులు జయశంకర్ సేవలను గుర్తుచేసుకొని ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, చిప్పనపల్లి బజారయ్య, మోహన్‌రెడ్డి, జుజ్జూరపు శ్రీరామమూర్తి, మోహన్, రమేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, జూన్ 21 ప్రభాతవార్త:



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం అశ్వారావుపేట మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు పాఠశాలలకు ప్రహరీ గోడలు, అంతర్గత రహదారుల విస్తరణ, గ్రామీణ విద్యుత్ సరఫరా మెరుగుదల కోసం విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్ల ఏర్పాటు త్రాగునీటి సరఫరా కోసం బోర్లు, మోటార్లు హ్యాండ్‌పంపుల ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించే నిధులను సమర్ధవంతంగా వినియోగించి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందించడం అత్యవసర సర్జరీ కోసం ఎల్‌ఓసి రూపంలో ఉచిత ట్రీట్మెంట్ అందించడంలో రాష్ట్ర వ్యాప్తంగా ముందు వరసలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పంచాయత్ రాజ్ డీఈ శ్రీధర్, ఏఈ అక్షిత, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ సలీం, ఏఈ సతీష్, మండల కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు, మొగళ్ళపు చెన్నకేశవులు, జూపల్లి ప్రమోద్, మిండ హరి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చురీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, జూన్ 21 ప్రభాతవార్త:



అశ్వారావుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో నూతనంగా నిర్మించిన మార్చురీ భవనాన్ని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదే ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిని ఇంజినీరింగ్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు, మండల నాయకులు జూపల్లి రమేష్,మొగళ్లపు చెన్నకేశవరావు, జేష్ఠ సత్యనారాయణ, మండల నాయకులు, వైద్యశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## యోగాతో చెడు అలవాట్లకు దూరం

**- ఎస్సై సాయి కిషోర్ రెడ్డి**

దమ్మపేట రూరల్ ,జూన్ 21 ప్రభాతవార్త :




యోగాతో చెడు అలవాట్లకు దూరంగా ఉండొచ్చని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి అన్నారు. శనివారం యోగాడే సందర్భంగా దమ్మపేట గురుకుల సంక్షేమ పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యోగ మన జీవితంలో ఒక భాగం కావాలన్నారు.యోగా అనేది ఒక ప్రాచీన అభ్యాసం, దీని మూలాలు భారతదేశంలో వేల సంవత్సరాల క్రితం ఉన్నాయని, యోగ శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సు ను పెంపొందిస్తుందన్నారు. యోగాతో బలమైన మానసిక స్థితి ఏర్పడుతుందని యోగాతో మనస్సు ఆధీనంలో ఉంటుందన్నారు. యోగాతో విద్యార్థులు మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలు వంటి చెడలవాటులకు దూరంగా ఉండవచ్చు అన్నారు.విద్యార్థి దశ నుంచే విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలుఅవుతున్నారని,యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వీరస్వామి, పోలీసు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## అర్హులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ

**- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో 23న నిరసన కార్యక్రమాలు**

దమ్మపేట, జూన్ 21 ప్రభాతవార్త:



మండలంలోని అర్హులైన వారికీ సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 23న మండలంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ మండల కార్యదర్శి దొడ్డా రమేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు సూచన మేరకు, నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయల ముందు ధర్నాలు నిర్వహించి, గ్రామ పంచాయతీ సెక్రటరీకి గ్రామ వార్డులో సమస్యలపై వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు/రేషన్ కార్డులు అర్హత కలిగిన ప్రతీ పేదవాడికి మంజూరు చేయాలని, సైడు కాలవలో చెత్తా చెదారం పిచ్చిమొక్కలు వెంటనే తొలగించి బ్లీచింగ్ పౌడరు చల్లించాలని, అంటు వ్యాధులు వ్యాపించకుండా మంచినీటి బావులు నీటి నిల్వ ఉన్నచోట తక్షణమే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, వీధ్కిలైట్లు వెంటనే వేయించాలని, ఇండ్లలో చెత్తను ప్రతి రోజు సేకరించి డంపు యార్డుకు తరలించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని, పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న గ్రామాలలో పేరుకు పోయిన అనేక సమస్యలను స్పెషల్ ఆఫీసర్లను ఏర్పాటు చేసి పరిష్కరించాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నిరంతర యోగాభ్యాసంతోనే ఆరోగ్య సంరక్షణ



అశ్వారావుపేట రూరల్, జూన్ 21 ప్రభాతవార్త:

నిరంతర యోగాభ్యాసంతోనే ఆరోగ్య సంరక్షణ అని స్థానిక వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కళాశాలలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాని ఒక మంచి అలవాటుగా చేసుకొని ప్రతి రోజు పాటించడం వలన విద్యార్థులు వారి యొక్క ఒత్తిడి, ఆవేశాలు, అనారోగ్యాల నుండి విముక్తి పొందవచ్చని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి, బోదన, బోధనేతర సిబ్బంది అందరు యోగా సాదన చేస్తూ మంచి ఆరోగ్యాన్ని పొందాలని, ప్రతి మనిషి మానసిక ఉల్లాసం వలన తమ పని దినాల్లో ఎంతో ఉత్సాహంగా ఉండి కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఓఎస్ఎ డాక్టర్ ఎం రామ్‌ప్రసాద్, యోగా బోధకురాలు సౌజన్య, డా.పి. నీలిమ, డా. కె.శిరీష్, డా.టి. పావని, పాలన అధికారి జయమ్మ, కళాశాల పిడి కమల, సత్యనారాయణ, కళాశాల వ్యవ్యపాయ విస్తరణ అధికారి రామారావు, బోదనేతర సిబ్బంది, దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నక్సలైట్ల పేరుతో మేధావులను చంపడం దేశానికే ప్రమాదకరం: భాగం

*కొనిజర్ల జూన్ 20 ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పేరుతో దేశంలో వామపక్ష మేధావులను చంపటం జైల్లో పెట్టడం దేశానికి, దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. శుక్రవారం పెద్ద మునగాల పిట్టల రాంబాబు అధ్యక్షతన జరిగిన పార్టీసమావేశంలో మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వికలాంగుడైన సాయిబాబాను దేశద్రోహం సాకుతో అనేక సంవత్సరాలు విచారణ లేకుండా జైల్లో పెట్టడం వలన మరణించాడని, ఆయనతో పాటు వరవరరావు, దబోల్కర్ లాంటి అనేక మంది వామపక్ష మేధావులను దేశభక్తులను ప్రశ్నించే గొంతులను ఎటువంటి విచారణ లేకుండా అక్రమ అరెస్టులు చేసి జైళ్లలో పెట్టి హింసకు గురిచేస్తున్నారని, ఇది అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం వ్యవసాయం చేస్తున్న రైతులు పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ¯ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు తులం బంగారం వితంతు వికలాంగులకు వృద్ధాప్య పెన్షన్లు పెంచుట వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దమనగాల గ్రామ శాఖ సిపిఐ కార్యదర్శిగా తలారి కృష్ణ సహాయ కార్యదర్శులుగా బన్నె నరసింహారావు సుంకర రాధాకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ మహాసభలో ఏనుగు వెంకటేశ్వరావ్, పాప గంటి సుదర్శన్ ,అర్చన శ్రీనివాసరావు దాసరి పెద్ద వెంకయ్య గంజి నరసయ్య తుప్పతీ కోటయ్య ఏపూరి భాస్కరరావు సోలా కోటయ్య కొంగర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.. అనంతరం గ్రామంలో ఇతర పార్టీల నుండి కార్యకర్తలు భాగం హేమంతరావు సమక్షంలో సిపిఐలో చేరినారు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

## రైతులు మార్కెట్ కి వస్తే మేలు జరగాలి: దొండపాటి

*కొణిజర్ల జూన్ 21ప్రభాత వార్త:*



రైతులు దాన్యం అమ్మకోవడానికి మార్కెట్ కి వస్తే ఇబ్బందులు లేకుండా మేలు జరిగే విధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ఖమ్మం మార్కెట్ పాలకవర్గానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఖమ్మం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన కార్మికులు రైతు సంఘాలు వ్యాపారస్తుల సమన్వయం సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని దిగుమతి ఎగుమతులు ధాన్యం బస్తాలు కాటాలు లో రైతులపై ఆర్థిక భారం పడకుండా చూడాలని వారు పేర్కొన్నారు మార్కెట్లో ధాన్యం అమ్ముకోవడానికి వచ్చిన రైతుకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారు మార్కెట్ కమిటీకి విజ్ఞప్తి చేశారు వీరితోపాటు ఏఐటీయూసీ నాయకులు మేకల శ్రీను గాదే లక్ష్మీ మ్మనారాయణ పాల్గొని మాట్లాడుతూ రైతులు కార్మికులు సమన్వయతోని పరిస్థితులు అంచనా వేసుకుని మార్కెట్లో కలిసిమెలిసి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని వారు పేర్కొన్నారు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి యోగా దోహదం

*కామేపల్లి,జూన్ 21 ప్రభాత వార్త:*



యోగా మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీఓ జి. రవీందర్, ఏవోబి. తారా దేవి అన్నారు. శని వారం కామేపల్లి రైతు వేదికలో అంతర్జాతీయ యోగా దినోత్స వంను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని యోగా చేశారు. ఈ సందర్భంగా అధికారులు స్థానికులతో కలిసి యోగా చేశా రు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై స్థానికులకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిం డెంట్ టీ. నరేందర్, సీనియర్ అసిస్టెంట్ మైలవరపు సాంబశి వరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సక్రు, విజయ, రికార్డ్ అసిస్టెంట్ కన్నమాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నరసింహ, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర నాయ కులు భూక్య శ్రీను నాయక్, మండల పార్టీ అధ్యక్షులుజర్పల రామారావు, మండల ప్రధాన కార్యదర్శి జర్పల కృష్ణ, ఊట్కూరు రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొనకంచి శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో ఎన్టిఆర్ విగ్రహావిష్కరణ




*వైరా,జూన్21,ప్రభాతవార్త:*

వైరా మండలం ఖానాపురం గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా నుండి ర్యాలీగా బయల్దేరి ఖానాపురం చేరడం జరిగింది. అనంతరం ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదతనంతరం జెండా వందనం చేసి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నన్నూరు నర్సిరెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా పార్లమెంటు ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరబాడు వెంకటేశ్వర్లు, కనగాల సాంబశివరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, వివిధ నియోజకవర్గాల బాధ్యులు కరుణాకర్, మల్లంపేట అప్పారావు, కొత్తా సీతయ్య, మందపల్లి రజిని, చుండు రాష్ట్ర, రాష్ట్ర తెగులు మహిళ కోర్టు సత్యవతి, మేడేపల్లి రాణి, తెలుగు యువత మండల అధ్యక్షులు పత్తిపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలి

*కారేపల్లి జూన్ 21 ప్రభాతవార్త*

అంగన్వాడీ కేంద్రాల్లో పని చేసే టీచర్లు సమయపాలన పాటించాలని సిడిపిఓ దయామని అన్నారు. మండలానికి చెందిన అంగన్వాడీ టీచర్లు ఆయాలకు సంబంధించి కామేపల్లి హెడ్ క్వార్టర్స్ నందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు వారు పనిచేసే కేంద్రాల్లో ప్రీ స్కూల్స్ ను అభివృద్ధి చేసుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించాల్సి ఉంటుందన్నారు విధుల నిర్వహణలో అలసత్వం వహించవద్దని చిన్నారుల భవిష్యత్తు ప్రధాన ఎజెండాగా పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలందరూ అంగన్వాడి కేంద్రాల్లోని భోజనం చేసేలా చూడాలని అన్నారు. వారు ప్రతి రోజు ఐరన్ టాబ్లెట్స్ వేసుకోవాలని చూడాల్సి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు గీతా బాయ్ రాధ మోకాళ్ళ రమణ మాలతి తదితరులు పాల్గొన్నారు.

## బండిపాడులో గ్రామ దేవతలకు జలాభిషేకం

*కామేపల్లి,జూన్ 21 ప్రభాతవా ర్త :*



వర్షాకాలం మొదలై దాదా పు నెల రోజులు కావొస్తున్నా.. వరుణుడి జాడ కనిపించట్లే దు. తొలకరి వానలకే సంతోషిం చి రైతులంతా దుక్కిదున్ని విత్తనాలు విత్తగా.. అప్పటి నుంచి వానలు పడట్లేదు. దీంతో వాన కోసం అన్నదాత లు కళ్లుకాయలు కాచేలా ఎదు రుచూస్తున్నారు. అందులో భాగంగానే కామేపల్లి మండలం రుక్కితండా గ్రామ పంచాయతీ పరిధిలోని బండిపాడులో వర్షాలు కురవాలని, గ్రామ ప్రజ లు గ్రామ దేవతలు బొడ్రాయి, ముత్యాల మ్మ తల్లికి శనివారం అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు, యువత పాల్గొన్నారు.

## యోగాతో మధుమేహం, అధిక రక్తపోటు తరిమేయవచ్చు

*కామేపల్లి,జూన్ 21 ప్రభాతవా ర్త :*

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ శిరీష, 104 ఎఫ్డిహెచ్ఎస్ ఫార్మాసిస్ట్ కొత్తపల్లి కృష్ణారా వు, స్టాఫ్ నర్స్ పుష్పలత ఆధ్వర్యంలో శనివారం ప్రాణాయామం, యోగాసనాలు వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్త లకు, దీర్ఘ కాలిక రుగ్మతలతో బాధపడే రోగులకు, మహిళల కు, వృద్ధులకు చేసి చూపించా రు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్, 104 ఎఫ్డిహెచ్ఎస్ ఫార్మసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు భస్త్రిక, అనులోమ విలోమ ప్రాణాయామం చేసి చూపించా రు. కటి చక్రాసనం, త్రికోణాస నం, వృక్షాసనం వంటి సులభ తరమైన వ్యాయామాలు చేసి చూపించారు. ప్రతీ మనిషి తమ దిన చర్యలో భాగంగా యోగా, ప్రాణాయామం ఆచరించి మధుమేహం, అధిక రక్తపోటు, థైరాయిడ్ వంటి రుగ్మతలను తరిమి కొట్టవచ్చు అని డాక్టర్ శిరీష చెప్పారు. స్టాఫ్ నర్స్ పుష్పలత ,సి హెచ్ ఓ సుధారాణి, హెచ్ ఈ ఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ రాధా కృష్ణ, సిరాజ్, కల్లూరి ఉమా మహేశ్వర రావు, హెచ్ వి రమణమ్మ, రమణ, ఉష, సుమిత్ర, ధనంజ, స్వరూప పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ే క్రమశిక్షణ యుతమైన దినచర్య యోగ

*కారేపల్లి జూన్ 21ప్రభాత వార్త*



యోగ అనేది క్రమశిక్షణాపితతమైన దినచర్య అని: మానసిక ప్రశాంతతకు దివ్య ఔషధం అని , శారీరక ఉల్లా సానికి , మంచి ఆరోగ్యానికి దివ్య ఔషధంగా పనిచేస్తుందని రిటైర్డ్ ఎంఈఓ సత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్స వం సందర్భంగా శనివారం కా రేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రిన్సిపాల్ నోముల విజయ కుమారి, ప్రధానోపాధ్యాయులు శ్యామ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఎంఈఓ సత్యనారాయణ హాజరై, స్వయంగా యోగ ఆసనాలు వేసి , విద్యార్థులకు , ఉపాధ్యాయులకు అధ్యాపకులకు యోగా యొక్క విశిష్టతను, యోగాను ఎలా అభ్యసించాలో సవివరంగా తెలిపారు.. మనదేశంలో ఆరంభమైన యోగాకు ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ కుమారి, హెచ్ఎం శ్యామ్, కారేపల్లి పోలీస్ స్టేషన్ లో ట్రైనీ ఎస్ఐ కిరణ్, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నెలవేతనం రాక అవస్థలు పడుతున్న బోరు మెకానిక్

*కారేపల్లి జూన్ 21 ప్రభాతవార్త*

మండలంలో బోర్ మెకానిక్ గా పనిచేస్తున్న వాంకు డోత్ మోహన్ కు ప్రభుత్వం నుండి గత రెండేళ్లుగా వేతనాలు రాకపోవటంతో అనేక ఇబ్బందులు పడుతున్నానని మోహన్ శనివారం వాపోయారు. గత 20 ఏళ్లుగా మండలంలోని 41 గ్రామపంచాయతీలలో చేతిపంపుల కు మరమ్మతులు చేస్తూ ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూసినట్లు మోహన్ తెలిపారు. తనకు రావాల్సిన వేతనాలను చెల్లించేల చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల అధికారులను పలుమార్లు వేడుకున్న ఉపయోగం లేకుండా పోయిందని ఈ సందర్భంగా మోహన్ విలేకరుల ఎదుట వాపోయాడు. వేతనాలు రాకున్నా ఎక్కడ చేతిపంపులకు మరమ్మతులు అవసరం ఉంటే అక్కడికి వెళ్లి పనులు పూర్తి చేసి రావడం తనవంతుగా పనిచేసినట్లు మోహన్ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తనకు రావాల్సిన వేతనాలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గిరిజనుల సమగ్రాభివృద్ధి ప్రధాన లక్ష్యం

*కారేపల్లి జూన్ 21 ప్రభాతవార్త*



గిరిజనుల సమగ్రాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా గ్రామ సభ ముఖ్య ఉద్దేశమని పేరు పల్లి పంచాయతీ కార్యదర్శి వై సురేష్ అన్నారు. మండల పరిధిలోని పేరుపల్లి లోధర్తీ అభ జన్ భగిదారి అభియాన్" గ్రామ సభ శనివారం పేరుపల్లి పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం భారతదేశంలో గిరిజన సమాజాల సమగ్ర అభివృద్ధి కోసం రూపొందించబడిన తన పథకం అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఐ టి డి ఏ ద్వారా అమలవుతున్న పథకాలకు సంబంధించి వివరాలను తెలియజేస్తూ వాటిని అమలయ్యే దిశలో ప్రయత్నించడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. గిరిజన సమాజాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, సామాజిక మౌలిక సదుపాయాలు కల్పించే దశలు ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో, ఆరోగ్యం, విద్య జీవనోపాధి రంగాలలో లోటుపాట్లను పూరించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు ప్రధానంగా ఈ పథకం. ఉద్దేశ్యం లక్ష్యాలు: గిరిజన బహుళ గ్రామాలు ఆకాంక్షి త జిల్లాలలో సామాజిక మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య, జీవనోపాధి రంగాలలో సమగ్ర అభివృద్ధిని సాధించడం ప్రధాన ఏజెండా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి వెంకటరమణ బి సక్రాం పి ఈ టి సుస్మిత ఏఈఓ మున్ని తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలపై అఖిలపక్షం నాయకులు సమావేశం...



**సత్తుపల్లి జూన్ 21 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికల అధికారులకి సహాయ సహకారాలు అందించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు సహకరించాలని ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎల్ రాజేంద్ర గౌడ్ అన్ని రాజకీయ పార్టీ నాయకులను కోరారు. సత్తుపల్లి తహసిల్దార్ కార్యాలయంలో శనివారం ఆర్డిఓ ఎల్ రాజేందర్ గౌడ్ అధ్యక్షతన గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర,రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అట్టి సమావేశం నందు స్పెషల్ సమ్మరి రివిజన్ 2026 లో భాగంగా ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా వారి ఆదేశముల ప్రకారం పోలింగ్ కేంద్రాలలో 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలను ఓటర్ల సౌకర్యార్థం రెండు పోలింగ్ కేంద్రాలుగా విభజించుటకు ప్రతిపాదన పంపినారని తెలిపినారు. అట్టి నిమిత్తం సత్తుపల్లి నియోజకవర్గం నందు అదనంగా 21 పోలింగ్ కేంద్రాలను గుర్తించినారు. అవి తల్లాడ మండలం 01, కల్లూరు మండలం - 07, పెనుబల్లి మండలం - 04, సత్తుపల్లి మండలం 05 వేంసూర్ మండలం 04 గా గుర్తించినట్లు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ తెలిపినారు. అదే విధముగా సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో, ఎస్ ఎస్ ఆర్ (స్పెషల్ సమ్మరీ రివిజన్) ప్రీరివిజన్ యాక్టివిటీలో భాగంగా, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లుగా ఉన్న తహశీల్దార్లకు బూత్ లెవల్ ఆఫీసర్ల ( బి ఎల్ ఓ లు) పాత్ర మరియు బాధ్యతలు బి ఎల్ ఓ యాప్ వినియోగంపై ఆర్డిఓ శిక్షణ ఇచ్చారు. నియోజకవర్గంలోని గ్రామాల్లోని ఓటర్లు కుటుంబంలోని ఒకళ్ళు ఒక వార్డు మరో కొందరు ఇంకో వార్డు అలా ఉన్నట్లయితే బి ఎల్ వో ద్వారా చేర్పులు మార్పులు చేసుకునే అవకాశం ఉందని, అదే విధంగా వాటర్ లిస్టులో ఫోటోలు తప్పులు పడ్డ సరిచేసుకునే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని రాజకీయ పార్టీ నాయకులు ఉపయోగించుకోవాలని ఆర్డీవో రాజేంద్ర గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏంసూరు పెనుబెల్లి కల్లూరు తల్లాడ మండలాల తాసిల్దార్లు పున్నం సత్యనారాయణ, మాణిక్యరావు, ఆదినారాయణమూర్తి, సాంబశివుడు, సురేష్, లతోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సోమిరెడ్డి తెలుగుదేశం పార్టీ అనుబంధ తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కరరావు, బిజెపి నుండి మట్ట ప్రసాద్, జనసేన పలు పార్టీల నుంచి హాజరైన వారిలో ఉన్నారు.

# పెనుబల్లిలో యోగా డే వేడుకలు




**పెనుబల్లి, జూన్ 21, ప్రభాతవార్త:**

పెనుబల్లి మండలం, వి.ఎం.బంజర గ్రామంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్నిశనివారం పెనుబల్లి ఆయుష్ డిపార్ట్మెంట్, వి.ఎం. బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెనుబల్లి సి.హెచ్. సి హాస్పిటల్ సిబ్బంది, లంకాసాగర్ పి.హెచ్. సి హాస్పిటల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి సప్తపది ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయుష్ డిపార్ట్మెంట్ యోగ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ యోగా అనేది ప్రతి మనిషికి నిత్యజీవితంలో ఒక భాగం కావాలని, నిత్యం యోగా సాధన చేసిన వ్యక్తి ఆరోగ్యవంతమైన జీవితాన్నిగడపగలరని అన్నారు. ఆయుష్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆయుష్ యోగ హల్ కి వచ్చి నిత్యం యోగ సాధన చేయమని కోరారు. ఈ అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెనుబల్లి సి. హెచ్ సి హాస్పిటల్ సిబ్బంది, లంకాసాగర్ పి. హెచ్. సి సిబ్బంది అందరూ కలసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం. ఈ. ఓ., ఎస్. ఐ, సి. హెచ్ సి సూపెరండెంట్ కిరణ్, స్రవంతి, లంకాసాగర్ పి. హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్, లేడీ యోగ ఇన్స్ట్రక్టర్ శిరీష, అఖిల, ఆయుర్వేద సిబ్బంది నారాణమ్మ, రమ్య,హెల్త్ సూపెవైజర్స్, అశవర్కర్స్, రిటైర్డ్ ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో సాదా బైనామాలే ఎక్కువ



**కల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త:**

కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాల్లో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో సాదా బైనామాల దరఖాస్తులే ఎక్కువ వచ్చాయని ఆర్డిఓ రాజేంద్ర వెల్లడించారు. ఈ నెల 3 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించని భూభారతి రెవెన్యూ సదస్సులో 20462 దరఖాస్తులు అందినట్లు వీటిన్నటిని ఆన్లైన్లో పొందుపరిచిన తరువాత వీటన్నింటిని పరిష్కరించబోతున్నట్లు వివరించారు. కల్లూరులో 3522, తల్లాడలో 3643, ఏన్కూరులో 4067, పెనుబల్లిలో 3216, వేంసూరులో 3628, సత్తుపల్లిలో 2386 దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరిచి నియమ నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించి రైతులకు సమాధానాలు తెలుపుతామని ఆర్డిఓ పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో యోగా డే వేడుకలు



**కల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త:**

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో యోగా డే వేడుకలు నిర్వహించి, యోగసనాలు వేయించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ మౌనిక మాట్లాడుతూ యోగా ఈ ప్రపంచాన్ని అచేతనం నుంచి చేతనం వైపు అనారోగ్యం నుంచి ఆరోగ్యం వైపు నడిపించ గల ముఖ్య సాధనమన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడిని పరామర్శించిన మట్టా దయానంద్

**కల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడి కాలుకి తీవ్రగాయమైన కల్లూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన పాత్రికేయుడు ఉబ్బన బాబురావుని శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాన్ని అడిగి తెలుసుకుని, పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాగం నీరజాదేవి, మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, భాగం ప్రభాకర్‌చౌదరి, సంతాన వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ దారా రంగా, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆలకుంట నర్సింహారావు, మండల బిసి సెల్ అధ్యక్షులు లింగబోయిన పుల్లారావు, తక్కెళ్ళపాటి దుర్గా ప్రసాద్, బత్తుల రాము, ఎన్. కృష్ణారెడ్డి, పోట్రు అర్జున్‌రావు, జంగం నరసింహారావు, కెవి, పరిమి భరత్, తురాబ్ అలీ, పొన్నూరు వెంకటేశ్వరరావు, వేము దినాకర్, మేకల రవి, దాసరి విజయ్‌కుమార్, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.










# జూలై 8న అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్...

## - డిఎం రాజ్యలక్ష్మీ

**సత్తుపల్లి జూన్ 21 ప్రభాతవార్త :**



అరుణాచల పుణ్యక్షేత్ర దర్శిని పేరుతో జూలై 8 సాయంత్రం ఏడు గంటలకు సత్తుపల్లి డిపో నుండి అరుణాచలం సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం డిపో మేనేజర్ కార్యాలయం నందు కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ అరుణాచలం కు జూలై 7న సాయంత్రం ఏడు గంటలకు సత్తుపల్లి డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి మార్గమధ్యంలో కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనానంతరం పదో తేదీ పౌర్ణమి రోజు అరుణాచలం చేరుకుని గిరి ప్రదక్షిణ అనంతరం సత్తుపల్లి బస్సు బయలుదేరుతుంది అని ఆమె అన్నారు. ఇందుకుగాను పెద్దలకు చార్జీ 5000 రూపాయలు, పిల్లలకు చార్జీ 2510 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఆన్లైన్ రిజర్వేషన్ కొరకు టీజీఎస్ఆర్టిసి బి యు ఎస్. ఐఎన్ లో లాగిన్ అయి 99599 సర్వీస్ నెంబర్ తో రిజర్వేషన్ చేసుకోవచ్చు అని అన్నారు. ఇతర ఖర్చులు అన్నీ భక్తులే భరించాలి అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 9866619189, 9542698518 సంప్రదించాలి అని కోరారు. భక్తులందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి కోరారు.

# ముత్తారెడ్డి మాతృమూర్తి మృతి...

## - నివాళులర్పించిన ఐడీసీ చైర్మన్ మువ్వ

**సత్తుపల్లి జూన్ 21 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం గౌరీ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి మాతృమూర్తి కోటమ్మ ఉదయం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబు శనివారం గౌరి గూడెం గ్రామంలోని ముత్తారెడ్డి స్వగృహానికి వెళ్లి కోటమ్మ మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మందపాటి ముత్తారెడ్డి కుటుంబీకులను చైర్మన్ మువ్వ విజయబాబు ఓదార్చారు. అనంతరం కాకర్ల పల్లి గ్రామానికి చెందిన మట్ట మురళి మరణించగా సమాచారం తెలుసుకున్న చైర్మన్ మువ్వా విజయ్ బాబు స్వగృహానికి వెళ్ళి ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు కొత్తూరు కోటేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.



# సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా ఎంతో అవసరం

**- నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**

**- ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు**




**నేలకొండపల్లి జూన్ 21 ప్రభాతవార్త:** సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ఎంతో అవసరమని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. ప్రపంచ యోగా దినోత్సవంను పురస్కరించుకొని శనివారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ యోగా అనేది ఖర్చులేని మందు అన్నారు. ఇది మానసిక వికాసానికి దోహదపడుతుందని, శరీరం, మనసు మధ్య సమతుల్య సాధనకు యోగ అద్భుతంగా తోడ్పడుతుందన్నారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ క్రాంతి కుమార్ నేటి యాంత్రిక జీవనంలో యోగ ప్రాధాన్యతను వివరించారు. అధ్యాపకులు,విద్యార్థులతో యోగాసనాలు చేపించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి ఎస్సై పి. సంతోష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నేలకొండపల్లి మండల విద్యాధికారి బి.చలపతిరావు, ఎన్.జి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వెంకటేశ్వర్ రెడ్డి ఇతర అధ్యాపక బృందం అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# నవోదయ్యలో ఘనంగా యోగా దినోత్సవం..

**- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న మండల వైద్యరోగ్య సిబ్బంది**

**- ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహణ**

**- యోగాతో సంపూర్ణ ఆరోగ్యం అన్న శిక్షకురాలు మాధవి**

**కూసుమంచి, జూన్ 21 (ప్రభాతవార్త) :**






యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అని యోగా శిక్షకురాలు మాధవి అన్నారు. శనివారం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో పాలేరు నవోదయ విద్యాలయంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యోగా దినోత్సవంలో వైద్యారోగ్య సిబ్బంది, నవోదయ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా హోమియో వైద్యాధికారి డీ కృష్ణ, కూసుమంచి మండల పీహెచ్సీ వైద్యాధికారి ఈ సాయికుమార్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. ఎటువంటి వయస్సు వారైనా యోగా క్రమం తప్పకుండా అనుసరించవచ్చని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులు నయం చేసే శక్తి యోగాకే ఉందని అన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతిరోజు 1గంట యోగాసనాలు చేస్తే మంచి ఫలితాలు అందుతాయని వివరించారు. నవోదయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థిదశ నుంచే యోగా క్రమం తప్పకుండా అనుసరించాలని కోరారు. భారత దేశం పూర్వకాలంలో మునులు, గురువులు యోగాకు ప్రాముఖ్యత సాధించిపెట్టారని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా కీలకం కావాలని సూచించారు. అనంతరం నవోదయ విద్యార్థులు 465మంది, సిబ్బంది 40మంది, హోమియో, వైద్యారోగ్య సిబ్బంది సుమారు 100మంది పాల్గొని యోగాసనాలు వేసి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎన్సీసీ కే లక్ష్మీప్రసాద్, హోమియో, పీహెచ్సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హోమియో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**తిరుమలాయపాలెం, జూన్ 21(ప్రభాతవార్త) :**




నిత్యం యోగా చేయడం అలవాటు చేసుకోవాలని, మనతోపాటు మన పిల్లలకు సైతం యోగాను నేర్పించాలని, హోమియో వైద్యశాల సిబ్బంది వీ.టి దాస్ సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా శనివారం తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రభుత్వ హోమియో వైద్యశాల (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ నిర్వహించారు. విద్యార్థుల యొక్క ఏకాగ్రత ఆరోగ్య సమస్యలు, యోగ ఆహారం, యోగ వల్ల ఉపయోగాలు వివరించి, ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు యోగాలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వీ.టి దాస్ మాట్లాడుతూ.. నిత్యం యోగా చేయడం అలవాటు చేసుకోవాలని, మనతోపాటు మన పిల్లలకు సైతం యోగాను నేర్పించాలని సూచించారు. మానసిక శారీరక ఒత్తిళ్లను యోగా దూరం చేస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది వీ.టి దాస్, పి.వెంకట్ రెడ్డి, యోగా శిక్షకురాలు పి.అరుణకుమారి, సుబ్లేడు ఆయుర్వేద వైద్యశాల ఎస్.ఎన్.ఓ పి.హరి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్రావు, ఫిజికల్ డైరెక్టర్ సైదులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లాలు తండాలో యోగా వేడుకలు

**- పాల్గొన్న బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 21 - ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని లాలుతండాలో శనివారం జరిగిన యోగా శిబిరంలో బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా ఆసనాలను ప్రదర్శించడంతో పాటు, యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు. ఈ శిబిరం ద్వారా ఆరోగ్య సంరక్షణ, మానసిక శాంతి గురించి అవగాహన కల్పించేందుకు నాయకులు కృషి చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ యోగా శిబిరంలో పాల్గొని, దాని ప్రయోజనాలను పొందాలని కోరారు. యోగ ఆసనాలను నిత్యం పాటించడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలని, ఇది ఒత్తిడిని తగ్గించి జీవన నాణ్యతను పెంచుతుందని వివరించారు. ఈ యోగా శిబిరం ప్రజలలో యోగా పట్ల ఆసక్తిని పెంచడంతో పాటు, స్థానిక సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని ప్రోత్సహించింది. బిజెపి నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి, యోగా ద్వారా సమాజ శ్రేయస్సును పెంపొందించాలని నాయకులు సంకల్పించారు ఈ కార్యక్రమంలో మాలోత్ మహాలక్ష్మి నాయకులు పాల్గొన్నారు.



# ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుపేదలకు మొండి చేయి

**- కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి గొంతు కోసిందంటున్న ప్రజలు**

**- రీ సర్వే జరిపి నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని ఎంపీడీవోకు వినతి.!**



**తిరుమలాయపాలెం, జూన్ 21(ప్రభాతవార్త):** నిరుపేదలైన అర్హులను అణగదొక్కి కాంగ్రెసోళ్లకే ఇండ్లను మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా సర్వేలు చేసీ చేసీ చివరకు తమ సొంత పార్టీ వారినే లబ్ధిదారులుగా నిర్ణయించింది. ఇందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సభ్యులుగా ఉన్న ఇందిరమ్మ కమిట్టీలు సంపూర్ణంగా సహకరించాయి. అయితే ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదలు తమ సొంతింటి కల చెదిరిపోవడంతో గుండెపగిలి రోదిస్తున్నారు. కటిక పేదరికంలో ఉన్న తమను కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి గొంతు కోసిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని పలుగ్రామాలలో అర్హత ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని, కేవలం కాంగ్రెస్ పార్టీ వారికి మాత్రమే ఇండ్లు ఇచ్చారని లబ్ధిదారులు అధికారులను నిలదీస్తున్నారు. రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ, అధికారుల మాట చెల్లుబాటు కావడంలదని, అంతా ఇందిరమ్మ కమిటీ సభ్యుల చెప్పిందే వేధంగా జరుగుతుందని ప్రజలు చెబుతున్నారు. మండలంలోని బీరోలు గ్రామానికి చెందిన కొంతమంది లబ్ధిదారులు అర్హత ఉన్న మాకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా, వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయ యంత్రాలు ఉన్న అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినారని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్.కె సిలార్ సాహెబ్ కు వినతి రాణి అందజేశారు. రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి కలుగజేసుకొని మాలాంటి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందలేదని, నిజమైన అర్హులను గుర్తించి రీ సర్వే జరిపించి కేవలం అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించే విధంగా అధికారులకు సూచించాలని వినతి పత్రంలో వారు కోరుకోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల ఆశావాహులు కన్నకంటి ఎల్లమ్మ, లింగమల్ల శంతన్, దాసు భవాని, గోపోజు భవాని, గుమ్మడి విజేత తదితరులు పాల్గొన్నారు.

## యోగాను తమ దైనందిన జీవితంలో అలవాటుగా మార్చుకోవాలి

**- జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో యోగా తరగతులు**

**- పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**



**కొత్తగూడెం క్రైం, జూన్ 21 – ప్రభాతవార్త:**

యోగా ద్వారా పని ఒత్తిడి నుండి ఉపశమనం కలగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఆనందమయమైన జీవితానికి ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో అలవాటుగా చేసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్ నందు యోగా తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఆరోగ్యంగా ఉంటూ ఆనందమైన జీవితానికి యోగా ఉపయోగపడుతుందని, వేల సంవత్సరాల నుండి యోగా భారత దేశ సంస్కృతిలో బాగంగా ఉండడం మనకు దక్కిన గొప్ప గౌరవం అని, ప్రపంచ దేశాలు యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని ప్రత్యేక గుర్తింపును ఇచ్చాయని అన్నారు. చేసే పనిపై శ్రద్ధ పెరుగుటకు, మానసిక ప్రశాంత కొరకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఎప్పుడూ పని ఒత్తిడిలో ఉండే వారికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను నిజ జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. చిన్న పిల్లలకు డబ్బును కాకుండా యోగాను అందిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందితో యోగాసనాలు, ధ్యానం, శ్వాస పైన ధ్యాస, సూర్య నమస్కారాలు, ప్రాణాయామము తదితర ఆసనాలపై వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి తెలియజేయడం జరిగితుందని తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జూన్ 26 మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించునున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, యువత చెడు మార్గంలో మరలకుండా చైతన్యం చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, కొత్తగూడెం సబ్ డివిజన్‌లోని పోలీస్ అధికారులు, ఆర్‌ఐలు, తదితరులు పాల్గొన్నారు.



## మీ దీవెనలతోనే ఇంద్రమ్మ రాజ్యం వచ్చింది

**- ఇంద్రమ్మ ఇల్లుకు భూమి పూజ చేసిన పొంగులేటి**

**- ఇంద్రమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి మా పథకం అందుతుంది**

**- లబ్ధిదారులకు ఇంద్ర ఇళ్ల పత్రాల పంపిణీ**

**ఆళ్లపల్లి జూన్ 21 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మారుమూల ప్రాంతం ఆళ్లపల్లి మండల పరిధిలో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి స్థానిక శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు ఎంపీ బలరాం నాయక్ కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐటీడీఏ పీఓ రాహుల్ పర్యటనలో భాగంగా శనివారం మొదటిగా మూడు కోట్ల 35 లక్షల రూపాయలతో నిర్మించిన కస్తూర్బా గిరిజన బాలికల పాఠశాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు.. అనంతరం కస్తూర్బా లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో కస్తూర్బా పాఠశాలలో గత సంవత్సరం పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థునులకు పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల ఉన్నత శిఖరాలకు వెళ్లాలన్న వారి భవిష్యత్తు తీర్చిదిద్దాలన్న పాధ్యాయులేనని కస్తూర్బా పాఠశాలలో ఏ వసతులు కావాలన్నా మేము ఖచ్చితంగా ఏర్పాటు చేయడానికి సిద్ధమని వారు అన్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు. హాస్టల్లో ఉండే విద్యార్థులు విద్యార్థునలకు ప్రభుత్వం తరపున వసతులు కోసం 40 కాస్మాటిక్ పెంచిందని ఇప్పుడు హాస్టల్లో ఉండే విద్యార్థులు విద్యార్థులకు ఎలాంటి లోటు పాటులు ఉండవని అన్నారు.





ఇంద్రమ్మ ఇండ్ల భూమి పూజ చేసి అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఇంద్రమ్మ ఇల్లు పత్రాల పంపిణి కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం మీరిచ్చిందేనని ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వమేనని ప్రతి పేదవాని గడపకు మా ప్రభుత్వం తరఫున పథకాలు అందుతాయని ఎవరు అధైర్య పడవద్దని ఈ ఇంద్రమ్మ రాజ్యం వచ్చిన 18 నెలలకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు గ్యాస్ 500 రూపాయలు రైతులు పండించిన ధాన్యానికి కింటాకు 500 రూపాయలు బోనస్ ఇచ్చిందని రైతుబంధు రైతు భరోసా ఇస్తుందని మెరుగైన వైద్య సదుపాయం కోసం 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలు చేసిందని ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ప్రతి పేదవాళ్ళకి సన్న బియ్యం పంపిణీ వేస్తుందని అది ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమని వారన్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి పోయి ఇంద్రమ్మ రాజ్యంపై పెద్ద అప్పులకుండ పెట్టిందని ఇంకా ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రతి పేదవాడికి ఇల్లు కట్టిస్తామని ఎవరు అధైర్యపడవద్దని ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతనే మళ్లీ మీ ఓట్లు అడగడానికి మీ ముందుకు వస్తామని అన్నారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి గిరిజనులు గిరిజనేతలకు తరతరాల నుండి పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిని ఫారెస్ట్ అధికారులు ఎవరు కూడా వారి ఇబ్బంది పెట్టకూడదని పురాతన కాలం నుంచి భూమిపై ఉన్న హక్కుదారులకు భూభారతిలో పట్టాలు ఇప్పిస్తానని వారన్నారు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మండలంలో ఉన్న బ్రిడ్జిలు మర్కోడు నుంచి రేగళ్ల మధ్యలో ఉన్న రహదారిని అనిశెట్టిపల్లి నుండి అళ్లపల్లి వరకు సింగిల్ రోడ్డు డబల్ గా మంజూరు చేయాలని మండలంలో జూనియర్ కాలేజీ మంజూరు చేయాలని మండల సమీకృత భవనాలు మంజూరు చేయాలని మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డికి తెలియజేయడంతో ఆళ్లపల్లి నుండి అని శెట్టిపల్లి వరకు డబల్ రోడ్డుకు 110 కోట్ల నిర్మాణ వ్యయంతో వచ్చే నెలలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని అన్నారు. వందమంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే వెంటనే కాలేజీ స్థాపనకు చర్యలు చేపట్టవలసిందిగా కలెక్టర్ ను ఆదేశించారు. మిగతా సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఇంద్ర ఇండ్లు పత్రాలు 227 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలు వివిధ నాయకులు పాల్గొన్నారు.

## మరో వినూత్న పవర్ ప్లాంట్ నిర్మాణానికి సింగరేణి శ్రీకారం



**- 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి తొలి అడుగు**

**- డి పి ఆర్ తయారీకి వ్యాప్కోస్ కి పని అప్పగింత**

**- సింగరేణి సీ ఎండీ ఎన్.బలరామ్ వెల్లడి**

**కొత్తగూడెం, జూన్ 21 – ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఇప్పటికే థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పిన సింగరేణి సంస్థ మరో వినూత్న విద్యుత్ ఉత్పాదన ప్లాంట్ ఏర్పాటుకు రంగంలోకి దిగింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు ఆదేశం మేరకు రామగుండం1 ఏరియాలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వాటర్ సంపు ఆధారంగా పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన ప్రాథమిక అధ్యయనాలు పూర్తిచేసిన కంపెనీ సంపూర్ణ ప్రాజెక్టు రిపోర్ట్ రూపొందించడానికి వ్యాప్కోస్ లిమిటెడ్ అనే ప్రభుత్వ రంగ సంస్థకు బాధ్యతలను అప్పగిస్తూ లెటర్ ఆఫ్ అవార్డును అందజేసినట్లు సీఎండీ ఎన్. బలరామ్ తెలియజేశారు. ఈ తరహా ప్రాజెక్టు ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎవరూ చేపట్టలేదని సింగరేణి సంస్థ దీనిని ప్రయోగాత్మకంగా చేపట్టడమే కాక విజయవంతంగా నిర్వహిస్తుందన్న నమ్మకం తమకుందన్నారు. ప్లాంటును ఏర్పాటు చేయనున్న మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపు ను, నిర్మాణ ప్రాంతాన్ని ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధనశాఖా మాత్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు స్వయంగా సందర్శించారని, ఈ వినూత్న ప్రాజెక్టును చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

**- ప్రాజెక్టు వివరాలు ఈ విధంగా ఉన్నాయి..**



సింగరేణి సంస్థ అప్పగించిన బాధ్యతల ప్రకారం వ్యాప్ కో స్ లిమిటెడ్ సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపు ఆధారంగా 500 మెగావాట్ల పంపుడు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మించడానికి సంబంధించిన పూర్తి అధ్యయనం జరుపు తుంది., జియోలాజికల్, జియోటెక్నికల్, హైడ్రాలజీ అధ్యయనాలతో పాటు సివిల్ డిజైన్లు, ఉత్పత్తి సామర్థ్య అంశాలు మెకానికల్ ,ఎలక్ట్రికల్ డిజైన్లు, పర్యావరణ సంబంధ అంశాలు, రక్షణ చర్యలు వంటి విషయాలపై సమగ్ర అధ్యయనాన్ని జరిపి డిపిఆర్ ను రూపొందించాల్సి ఉంటుంది. ప్లాంట్ నిర్మాణానికి పట్టే సమయం, నిర్మాణపు ఖర్చు, ప్లాంట్ పూర్తయిన తర్వాత ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్తు అమ్మకాలకు గల అవకాశాలు తదితర అనేక విషయాలను డిపిఆర్ లో పొందుపరచనున్నారు. పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ప్రత్యేకతలు ఈ పంపుడు స్టోరేజ్ ప్లాంట్ ఒక రకంగా చెప్పాలంటే జల విద్యుత్తు ప్రాజెక్టు తరహాలో పనిచేస్తుంది. జల విద్యుత్తు కేంద్రాలలోనీటి ప్రవాహ ఉధృతికి టర్బైన్లు తిరగటం వల్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. అయితే అక్కడ సహజ సిద్ధమైన జలపాతాల నీటిని ఇందుకోసం వినియోగిస్తారు. కాగా పంపుడు స్టోరేజీ ప్లాంట్లు ఎత్తయిన ప్రదేశానికి తోడిన నీటిని కిందికి వదలడం ద్వారా టర్బైన్లను తిప్పి విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ప్రస్తుతం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో సుమారు 157 మీటర్ల లోతున భారీ నీటి సంపు ఏర్పడి ఏడాది పొడుగునా భారీ పరిమాణంలో నీరు నిలవ ఉంటుంది. ఈ నీటిని ఉపరితలంపై నిర్మించనున్న దాదాపు ఇదే పరిమాణం గల మరో భారీ నీటి రిజర్వాయర్ లోనికి పగటిపూట సోలార్ విద్యుత్ ద్వారా పంపింగ్ జరుపుతారు. ఈ విధంగా పగటిపూట నింపిన నీటిని భారీ పైపుల గుండా రాత్రివేళ కిందికి పంపిస్తూ ఆ జల శక్తితో, మధ్యలో ఏర్పాటు చేసిన టర్బైన్లను తిప్పడం వలన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. కింద ఉన్న నీటిని పైకి పంపిణీ చేసి, అలా అక్కడ నిలువ చేసిన నీటిని కిందికి పంపి విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు కనుక దీనినీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు అని పిలుస్తున్నారు మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని లో గల భారీ నీటి సంపు, ఉపరితలంలో రిజర్వాయర్ నిర్మించడానికి ఖాళీ ప్రదేశ లభ్యతలు ఇక్కడ ఉండటం వల్ల సింగరేణి మొత్తంలో ఈ ప్రాజెక్టును ఇక్కడే ఏర్పాటు చేయాలని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఉపరితలంపై నీటి నిల్వ కోసం సుమారు 2,350 మీటర్ల పొడవు తో 23 మీటర్ల లోతు గల రిజర్వాయర్ డ్యాము ను నిర్మించనున్నారు. ఈ రిజర్వాయర్ లో 9.64 మిలియన్ క్యూబిక్ మీటర్ల పరిమాణం గల నీటిని నిలువ చేసి దీనిలో నుండి పంపింగ్ కోసం 8 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని వినియోగిస్తారు. ప్రాజెక్టు వ్యయం సుమారు 3000 కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని అంచనా. అయినప్పటికీ 40 ఏళ్ల పాటు 500 మెగావాట్ల సామర్థం గల ఈ పంప్డ్ స్టోరేజీ ప్లాంటు సింగరేణికి గట్టి ఆర్థిక పరిపుష్టిని కలిగిస్తుంది. వ్యాప్కోస్ లిమిటెడ్ సంస్థ డిపిఆర్ సిద్ధం చేయగానే నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలిచే అవకాశం ఉంది.

హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎండీతో పాటు డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి. సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కే. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్డిఎం సుభాని, జనరల్ మేనేజర్ సిపిపి ఏ. మనోహర్, జనరల్ మేనేజర్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఎం. సుబ్బారావు, ఇంకా వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు, ఏరియా, సంబంధిత జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# ప్రాచీన కాలం నాటి యోగాసనం భారతీయుల అమూల్య సంపద

## -ఎమ్మెల్యే డా.తెల్లం, ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :

ప్రాచీన కాలం నాటి యోగాసనం భారతీయుల అమూల్య సంపదని, దీనిలోని విశేషమైన ఆరోగ్య రహస్యాలు తెలిసిన ప్రపంచ దేశాలన్నీ దీనిని ఆచరించి లబ్ధిపొందుతున్నాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ఉదయం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఐటీడీఏ యూనిట్ అధికారులు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల బాల బాలికలు మరియు ఇతర సిబ్బందితో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మనం చేసే దయానందన కార్యక్రమాలలో నిత్య కృత్యంగా యోగాసనం చేయడం వలన మానసిక ఒత్తిడి తగ్గి మెదడుకు శక్తిని ఇస్తుందని, జీవన క్రియలను





మెరుగుపరిచి రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులను దూరం చేస్తుందని, జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని, శ్వాసక్రియను మెరుగుపరిచి శరీరం అంతటికి చక్కటి ప్రాణవాయువుతో కూడిన మెరుగైన రక్తప్రసరణకు తోడ్పడుతుందని, ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నవి కాబట్టి ప్రతి ఒక్కరూ భారతీయ సాంప్రదాయ యోగాని ఆచరించి దాని ఫలితాలు అనుభవించి సుఖవంతమైన, ప్రశాంతమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేసే హెచ్ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రతిరోజు క్రమం తప్పకుండా విద్యార్థిని విద్యార్థులకు యోగాసనంలో ముఖ్యమైన ఆసనాలు చేయించి వారి మేధాశక్తిని పెంపొందించుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లంవెంకటరావు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా సాధన చేస్తే మానసికంగా ఆరోగ్యంగా ఎంతో ఉత్తేజంగా ఉంటామని, యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని ఎంతో ఆరోగ్య ఆధ్యాత్మిక ప్రయోజనాలను చేకూరుస్తుందని, శ్వాస వ్యాయామాలతో కూడుకొని మనుషులకు ఉన్నటువంటి ఒత్తిడిని ఆందోళనను తగ్గించి నిరాశ నిస్పృహల నుండి బయటకు తీసుకు వస్తుందని అన్నారు. అనంతరం యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యంగా లేని మనిషి జీవితంలో ఏదీ సాధించలేడని, శాంతంగా ఉన్న వారే జీవితంలో ఏమైనా సాధించగలరని, యోగా అనేది మన మనసుకు మన ఆత్మని శరీరాన్ని ఏకం చేసే ఒక మహోన్నత సాధనం అని, పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగ సాధన చేస్తే మీ యొక్క మేధాశక్తి నైపుణ్యాలు పెరిగి ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటారని అన్నారు. అనంతరం యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ అందరి చేత వివిధ భంగిమలలో యోగాసనాలు చేయించారు. అనంతరం ఐటీడీఏ పీవో బి. రాహుల్ సిబ్బంది సమక్షంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావును, యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఒ సున్నం రాంబాబు, ఎస్ ఒ భాస్కరన్, ఏ టి డి ఓ అశోక్ కుమార్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది ఆశ్రమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డా.తెల్లంను సన్మానించిన మాధవరెడ్డి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

ఇటీవల భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఉత్తమ వైద్యుడిగా ఎంపికై హైద్రాబాద్‌లోని ఒక వేదికలో అవార్డు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే డా.తెల్లంను పట్టణ ప్రముఖుడు గాదె మాధవరెడ్డి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఒక ప్రజాప్రతినిధిగా, ఒక వైద్యుడిగా డా.తెల్లం వెంకట్రావు తన మార్క్‌ను చూపిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చర్ల పీఏసీఎస్ ఛైర్మన్ పరుచూరి రవికుమార్, భీమవరపు వెంకట్‌రెడ్డి, దుమ్ముగూడెం మాజీ జడ్పీటీసీ సభ్యులు సత్యాలు, న్యాయవాది పడిసిరి శ్రీనివాస్, బొంబోతుల రాజీవ్, చింతాడి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలించి నిల్వ ఉంచిన ఇసుక సీజ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని గోదావరి నుంచి అక్రమంగా ఇసుకను తరలించి నిల్వ ఉంచిన ఇసుకను దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారులు శనివారం తనిఖీ చేసి సీజ్ చేశారు. దుమ్ముగూడెం గ్రామం గోదావరి కరకట్ట ప్రాంతంలో ఇసుకను డంప్ చేసి నిల్వ ఉంచిన సుమారు 40 ట్రక్కుల ఇసుకను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. అక్రమంగా గోదావరి నుంచి ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు చేపడతామని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ హెచ్చరించారు. ఈ తనిఖీలలో గిర్దావర్ కల్లూరి వెంకటేశ్వర్లు, పలువురు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృత భాష గురువుకు సత్కారాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచల దేవస్థానంలో సంస్కృత పండితులుగా పనిచేస్తూ అర్చక స్వాములకు, వేద పండితులకు అదే విధంగా వేలాది మంది విద్యార్థులకు సంస్కృత భాషను బోధించిన పాఠశాల గురువు ఎస్‌టిజి శ్రీమన్నారాయణ ఆచార్యులకు ఇటీవల మూడు సంస్కృత విశ్వవిద్యాలయాలు ప్రాచ్య విద్య విభూషణం అనే బిరుదుతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం ఉద్యోగి ఎంతో



ఉన్నతమైన పురస్కారాన్ని అందుకున్నందుకు గాను భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అలాగే ఉద్యోగ సంఘం తరుపున సత్కారాన్ని ఏర్పాటు చేశారు. మంగళవాద్యంతో శ్రీమన్నారాయణ దంపతులకు స్వాగతం పలికి తిరుపరివట్టం సమర్పించి ఆలయ మర్యాదను, వేదాశీర్వచనాన్ని అందజేశారు. చిత్రకూట మండపంలో సభను ఏర్పాటు చేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంలో ఆలయంలో వారి వద్ద సంస్కృత అధ్యయనం చేసిన ప్రధాన అర్చకులు వారు అలాగే వేద పండితులు విద్యార్థిని విద్యార్థులు తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి వద్ద విద్య అభ్యసించడం ఎంతో గర్వకారణమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఏఈవోలు శ్రవణ్ కుమార్, భవాని రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాల శుభ్రత ఆరోగ్యానికి మూలం వైద్యురాలు ప్రియాం

అన్నపురెడ్డిపల్లి, జూన్ 21(ప్రభాతవార్త):

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు ప్రియాంక ఆధ్వర్యంలో రాజాపురం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి. రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు.ఇళ్ళ ప్రాంగణాల్లో నీటినిల్వలు లేకుండా చూసుకోవాలని.ఆరోగ్య సూచనలు చేశారు.ఇంటి పరిసరాల శుభ్రత కుటుంబ ఆరోగ్యానికి మూలమని వైద్యురాలు ప్రియాంక అన్నారు. ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు చేస్తామని. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చేసి సాధారణ కాన్పులు చేస్తామన్నారు.ప్రతి మంగళవారం ఆరోగ్యమహిళా కార్యక్రమం.ప్రతి గురువారం అమ్మ కోసం ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.మహిళలు అందరు రొమ్ము కాన్సర్,గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు ఆరోగ్య కేంద్రంలో చేయించుకోవాలన్నారు.మధుమేహం,రక్తపోటు మందులు వాడేవారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని మందులు వాడుకోవాలని కోరారు.ప్రతి బుధవారం,శనివారం వారాల్లో గ్రామాల్లో పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలు జరుగుతోందని.తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలన్నారు.జూన్23 నుండి జూన్ 30 తేదీ వరకు ప్రత్యేక వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడానికి ప్రణాళిక తయారు చెయ్యడం జరిగిందని తెలిపారు. వైద్య శిబిరం కార్యక్రమంలో వైద్యురాలు ప్రియాంక, హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు,ఆరోగ్య కార్యకర్త పుష్పరాజ్యం,ఆశా కార్యకర్తలు ఉమా,వెంకటనరస,స్వరూప తదితరులు పాల్గొన్నారు.




# ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామంలో వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పీహెచ్‌సీ పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దులో ఉన్న పైడిగూడెం గ్రామంలో పర్ణశాల మెడికల్ ఆఫీసర్ డా.రేణుకారెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వైద్యాధికారి మాట్లాడుతూ .. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహణ కలిగి ఉండాలని, వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధులు, దోమల వలన వస్తాయని, వాడుకునే నీటి కుండీలను రెండు, మూడు రోజులకు ఒకసారి శుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలం సీజన్‌లో నీరు వేడి చేసి చల్లారిన తరువాత తాగాలని, దోమ తెరలను వినియోగించుకోవాలని, శుక్రవారం డ్రైడేగా పాటించాలని అవగాహన కల్పించారు. ఈ వైద్యశిభిరంలో 39 మందిని, రోగులను పరీక్షించారు. ముగ్గురు గర్భిణీ స్త్రీలు, బాలింతలను పరీక్షించి జ్వర పీడితుల వద్ద నుంచి రక్తపీతలను సేకరించి ఆర్బీటీ నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 0 -5 సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఎన్ వెంకటనర్సమ్మ, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఏఎన్ఎం పార్వతి, ఎంఎల్‌హెచ్‌పీ శిరీష, మరియు పలువురు ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్‌కు టీఎన్‌జీవోస్ ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ నందు ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటా నికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ భావజలాన్ని నరనరాలలో ఆదిలోనే జీర్ణించుకుపోయిన వ్యక్తుల్లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రగన్యులని, అందుకే అతన్ని తెలంగాణ పిత అని తెలంగాణ ప్రజలు కీర్తిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ నాయకులు సాధిక్ భాషా, మల్లికార్జున ప్రసాద్, మధుసూదన్ వెంకటేష్, గాంధీ, లింగమూర్తి, బాలకృష్ణ, వెంకట నరసయ్య ,శ్రీదేవి, విజయ కుమారి, శాంత కుమారి, గంగరాజు, చంద్రలేఖ, నికిత, రోహిణి, ప్రమోద్, శ్రీనివాస్, వెంకటేష్,తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## రామచంద్ర కాలేజీలో యోగా డే



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 21 – ప్రభాతవార్త:**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరామచంద్ర డిగ్రీ కాలేజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్, ఎన్ సి సి విభాగాల తరఫున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగ బోధకురాలు అరుణలత మాట్లాడుతూ... యోగా శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యోగాను మన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. వెంకన్న, ఎన్ సి సి కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణచంద్రరావు, అధ్యాపకులు జి. మధు, ఎ. వెంకటేశ్వర్లు, బి. అంజనీ దేవి, శ్రీలత, ఎన్ సి సి క్యాడెట్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగమ్మకాలనీలో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 21 – ప్రభాతవార్త:**



మండలంలోని గట్టుమల్ల గ్రామపంచాయతీ గంగమ్మకాలనీలో నూతన అంగన్వాడి కేంద్ర భవనాన్ని టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కన్స్ట్రక్షన్ స్పెషాలిటీస్ ఐటీ సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి ఆర్థిక సహకారంతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్వంచ ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మీప్రసన్న హాజరయ్యారు. అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి అయిన రూ.2 లక్షలు వ్యయం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు టీం సంభవ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సద్గురు, పురుషోత్తం, సత్య ప్రసాద్, మధు, కన్స్ట్రక్షన్స్ స్పెషాలిటీస్ కంపెనీ తరఫునుండి హరీష్ కుమార్, వికాస్ సింగ్, సూర్య ప్రకాష్, ప్రియా, శివాజీ, సెక్టార్ సూపర్వైజర్ శారద, అంగన్వాడి టీచర్ జ్యోతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నిఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్షించిన జీఎం పర్సనల్

**కొత్తగూడెం, జూన్ 21 – ప్రభాతవార్త:**



సింగరేణి ప్రధాన కార్యలయ కాన్ఫరెన్స్ హాల్ లో జనరల్ మేనేజర్(పర్సనల్) జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా ముందుగా అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 సంధర్భముగా ఈ రోజు అన్ని ఏరియాలలో అన్ని గనులు, డిపార్ట్మెంట్లు మరియు సింగరేణి పాఠశాలల్లో విజయవంతముగా సామూహిక యోగాసనాల కార్యక్రమాలను ఘనముగా నిర్వహించిన సందర్భముగా అందరికీ అభినందనలు తెలిపారు. అనంతరం ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కారుణ్య నియమకాలు, టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో సమీక్ష నిర్వహించి, కారుణ్య నియమకాలు, టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణరావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## పోడు వ్యవసాయం ఆదివాసీల హక్కు

**- పోడు ఉపాధి నుంచి ఆదివాసీలను దూరం చేయొద్దు**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**చుంచుపల్లి, జూన్ 21 – ప్రభాతవార్త:**

అడవులనే నమ్ముకొని పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వలస ఆదివాసీల భూములను లాక్కొని వారికి ఉపాధి లేకుండా చేయొద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని, అటవీశాఖ అధికారులను కోరారు. చుంచుపల్లి మండలం, పెనగడప పంచాయతి అటవీ ప్రాంతంలోని జగ్గారం, పాలవాగు, గడ్డిగుట్ట, జగ్గారం, మర్రిగూడెం ఆదివాసీ గూడేలను శనివారం అయన సందర్శించిన అనంతరం జగ్గారం గ్రామంలో అటవీశాఖ, ఆదివాసీ కుటుంబాలతో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా సాబీర్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం బ్రతుకుదెరువుకోసం ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చిన ఆదివాసీ కుటుంబాలు పెనగడప శివారులో స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని పోడు వ్యవసాయంపై జీవిస్తున్నారని, వీరికి అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములపై హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, జిల్లా అధికార యంత్రంగంపై ఉందన్నారు. చట్టం ప్రకారం ఒక్కో కుటుంబం తొమ్మిది ఎకరాలలోపే పోడు సాగుచేసుకొని జీవిస్తున్నారని, అటవీ శాఖా అధికారులు వీరిని పోడు నుంచి దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గతంలో వీరు సాగుచేసుకుంటున్న భూములను స్వాధీనం చేసుకోవడంతో మిగిలిని భూమిని నాలుగు గ్రామాలకు చెందిన 200 ఆదివాసీ కుటుంబాలు సాగుచేసుకొని జీవిస్తున్నారని, ఈ భూమిని సైతం లాక్కునే ప్రయత్నాలు చేయడం సరైంది కాదన్నారు. భూములలు లాక్కునే ప్రయత్నాలు మానుకొని స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకునే వెసులుబాటు కల్పించాలని, పోడు పట్టాలు మంజూరు చేయాలనీ కోరారు. సమావేశంలో సిపిఐ నాయకులు నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, కట్టా ఉదయ్, తాజుద్దీన్, కుంచం శ్రీనివాసరావు, మూతి శ్రీనివాస్, దస్తగిరి, ఖాసీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ సీటు సాధించిన సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థి

**- అభినందించిన తహసిల్దార్ టి శ్రీనివాస్**



**కొత్తగూడెం, జూన్ 21 – ప్రభాతవార్త:**

పిల్లల బంగారు భవిష్యత్తే తల్లిదండ్రుల లక్ష్యం...ఇందుకోసం నిరంతరం శ్రమిస్తుంటారు. రోజురోజుకూ ఆంగ్ల మాధ్యమానికి ఆదరణ పెరుగుతుండటంతో ఆ దిశగా చదివించాలని ఆశపడుతుంటారు. ఇందుకు చక్కటి వేదికగా నిలుస్తోంది జూలూరుపాడులోని సాయి ఎక్సలెంట్ స్కూల్ ఇక్కడ నిరుపేదల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందుతోంది. అన్ని సదుపాయాలు కల్పిస్తూ ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నారు. విద్య తోపాటు అన్నీ సదుపాయాలు ఉన్నాయి. జూలూరుపాడు మండలం కేంద్రంలోని పాపకొల్లు రోడ్డు నందు కలిగిన సాయి ఎక్సలెంట్ స్కూల్ లో విశ్వసన్ని అనే విద్యార్థి నవోదయ సీటు సాధించడం జరిగినది. ఈ సందర్భంగా జూలూరుపాడు తహసీల్దార్ టి. శ్రీనివాస్ విద్యార్థి విశ్వసన్ని మరియు తల్లిదండ్రులైన గురుమూర్తిలను అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దారు టి. శ్రీనివాస్ మాట్లాడుతూ... సాయి ఎక్సలెంట్ స్కూల్లో నవోదయ సీటు జిల్లాస్థాయిలో సాధించి మండలానికి మంచి పేరు తెచ్చినందుకు విద్యార్థి విశ్వసన్ని, తండ్రి గురుమూర్తిలను అభినందించారు. నవోదయ సీటు కోసం విద్యార్థి పట్ల శ్రద్ధ కలిగి కృషిచేసిన స్కూల్ మేనేజ్మెంట్ కు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మునుముందు ఇంకా కాంపిటేటివ్ పరీక్షల్లో సాయి ఎక్సలెంట్ స్కూలు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. డైరెక్టర్.హుస్సేన్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ,జిల్లా స్థాయిలో పేరు గడించినందుకు విద్యార్థి ,విద్యారినిలుకు,మరియు తల్లిదండ్రులకు, ముఖ్యంగా ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆరెబోయిన కృష్ణ ప్రసాద్, ఆర్ఐ సిహెచ్. ఆదినారాయణ, ఉపాధ్యాయులు అశోక్, నరసింహారావు, అభినందనలు తెలియజేశారు.

## ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో యోగా డే



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 21 – ప్రభాతవార్త:**

మండలంలోని ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సూర్య నమస్కారాలు, యోగాసనాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యోగా డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు యోగ జీవితంలో ఒక భాగం కావాలని మానసిక ఒత్తిడి నుండి అనారోగ్యానికి గురికాకుండా యోగాసనాలు ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థులు ప్రతిరోజు యోగ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. నూరి మెహర్ నిస. ఏఎన్ఎం సత్యవతి, ఆశ ఝాన్సీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను వెంటనే విడుదల చేయాలి....

**- సుజాతనగర్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు భూక్యా రాజేష్ నాయక్**

**కొత్తగూడెం టౌన్/సుజాతనగర్, జూన్ 21 – ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇండ్లను వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ సుజాతనగర్ మాజీ మండల అధ్యక్షులు భూక్యా రాజేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుజాతనగర్ మండలంలో ఇప్పటివరకు పైలెట్ ప్రాజెక్టుగా ఉన్నటువంటి కోమటిపల్లి గ్రామపంచాయతీ తప్ప మిగతా ఏ ఒక్క పంచాయతీలో కూడా ఒక్క ఇల్లును కూడా మంజూరు చేసి ఇండ్ల పట్టాలు ఇచ్చిన దాఖలాలు కానీ శంకుస్థాపనలు చేసిన పనులు గాని లేవని ఆరోపించారు. ఈ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్, రెవెన్యూ శాఖ మంత్రి ఇంతవరకు సుజాతనగర్ మండలంలోని ఏ ఒక్క గ్రామ పంచాయతీలో కూడా ఇంటి పట్టాలు ఇచ్చి శంకుస్థాపనలు చేసినటువంటి దాఖలాలు లేవని అన్నారు. పైగా రాష్ట్రం మొత్తం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని చెప్పుకుంటూ కాలం వెళ్లతీసుకున్నటువంటి రెవిన్యూ మంత్రి , సొంత ఉమ్మడి జిల్లాలో మాజీ పార్లమెంట్ సభ్యులుగా ఉన్న సమయం లో వారికి వెన్నుదన్నుగా ఉన్నటువంటి కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండల ప్రజలు ఏం పాపం చేశారని మండల ప్రజల తరఫున ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమంటూ అబద్ధాల హామీలు ఇస్తూ అడ్డగోలుగా వ్యవహరిస్తున్నటువంటి రేవంత్ రెడ్డి సర్కారు ఇప్పటికైనా మేల్కొని వాస్తవాలు చెప్పి ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని, రైతు భరోసా తో పాటు రైతు కూలీ ఆత్మీయ భరోసా కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు.

## రేడియో స్టేషన్ లో యోగా డే కార్యక్రమం



**కొత్తగూడెం టౌన్, జూన్ 21 – ప్రభాతవార్త:**

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కొత్తగూడెం ఆల్ ఇండియా రేడియో స్టేషన్ లో "యోగ డే" నిర్వహించారు. స్టేషన్ ప్రోగ్రాం హెడ్ బైరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసన్ మాట్లాడుతూ... యోగా ద్వారా పని ఒత్తిడి, ఉపశమనం కలగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, జీవితం ఆనందమయంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు కొలిపాక శంకరరావు, స్వామి, బాబు సింగ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్లుగా జనం గుండెల్లో సీపీఐది మహోన్నత స్థానం

- ప్రజా ఉద్యమాలే సీపీఐ ఆయుధం
- సీపీఐ శత వసంతోత్సవాలు వేడుకలు ఘనంగా నిర్వహించాలి
- కార్పోరేషన్ ఏర్పాటుతో పాల్వంచ మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు పడ్డాయి
- కార్పోరేషన్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి



**పాల్వంచ, జూన్ 21 – ప్రభాతవార్త:** పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని పిల్లవాగు సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. వందేళ్లగా పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ సీపీఐ శతవసంతాలు వేడుకలు సందర్భంగా ఈ ఉత్సవాలను ప్రతి వార్డులో ఎ ు ం న్ ం గా నిర్వహించాలని, తద్వారా పట్టణంలో మరింత పార్టీ విస్తరణకు శతవసంతాల ఉత్సవాలు దోహదపడాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలు కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు పడ్డాయినీ, గత అనేక సంవత్సరాలగా పాల్వంచ మున్సిపాలిటీకు ఎన్నికలు జరగకపోవడంతో ప్రత్యేక అధికారుల పరిపాలన కొనసాగుతుంది, ఈ నేపథ్యంలోనే స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పట్టు పట్టి కార్పొరేషన్ ఏర్పాటు చేయించారని, రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలినీ కోరారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, డీ సుధాకర్, ఏఐటీయూసీ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, గిరి, వాడే లక్ష్మీ, ఉకే భద్రయ్య, బొర్రా నాగేశ్వరరావు, రాములమ్మ, అదిమ్మ, శంకరయ్య, చంటి, సమ్మక్క, సారమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ నూతన శాఖ కార్యదర్శిగా ఉకే పుష్ప , సహాయ కార్యదర్శిగా కుంజ నాగమణి, శాఖ సభ్యులుగా ఉకే భద్రయ్య, బొర్రా నాగేశ్వరరావు, రాములమ్మ, అదిమ్మ, శంకరయ్య, చంటి, సమ్మక్క, సారమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఇనాం భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలి

## కామేపల్లి తాసిల్దార్ కి విన్నవించిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా

**కామేపల్లి, జూన్ 21 ప్రభాత వార్త :** కామేపల్లి తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ కు దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఇనాం భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని లిఖితపూర్వకంగా విన్న వించారు. మండల పరిధిలోని పెంజరమడుగులో ఎస్సీ ఈనామ్ మన్యం భూములను కాపాడాలని కోరారు. ఈ మేరకు చిప్పలపల్లి శ్రీనివాసరావు తాసిల్దార్ దృష్టికి సమస్య ను తీసుకువెళ్లారు. దళిత భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. దీంతో తాసిల్దార్ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ మాదిగ హక్కుల దండోరా అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఆ చట్టం ద్వారా దళితులకు వెట్టిచాకిరి కింద ఇచ్చిన ఇనాం భూములను కాపాడి వారికి భూమి హక్కు పత్రాలు ఇవ్వాలని, దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీను, రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు నందిగామ రాజ్ కుమార్, ఆర్ పి ఐ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరికంటి సంజీవరావు, రఘుపతి, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగానికి రైతు భరోసా సరే....

- వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసా ఎక్కడ.. ?
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు

**పెనుబల్లి, జూన్ 21, ప్రభాతవార్త:** రైతాంగానికి ఎకరాకు 12 వేల రూపాయలు ఇచ్చారని మరి భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం పార్థసారధిపురం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12000 వేల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి17 నెలలు అవుతున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. భూభారతి లో అసైన్మెంట్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డిజిటల్ సర్వేను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న ప్రభుత్వ భూములన్నింటినీ పేద వ్యవసాయ కార్మిక కుటుంబాలకు పంచి ఇవ్వాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. దళిత, గిరిజన పేదలకు ఇంటి నిర్మాణానికి ఏడు లక్షలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న వృద్ధులు, వితంతులు, వికలాంగులు, ఒంటరి మహిళలు కొత్త పింఛన్లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఉపాధి బకాయిలు విడుదల చేయాలన్నారు. ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధికి నిధులు పెంచకుండా ఉపాధిని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుందని గాయం తిరుపతిరావు అన్నారు. పని ప్రదేశాలలో కూలీలకు నీడకు టెంట్, కూలీలకు త్రాగడానికి మంచినీరు మెడికల్ కిట్టు చిన్నపిల్లల సంరక్షణకు ఆయాను ఉంచటం వంటి సౌకర్యాలు కల్పించాలని ఇలాంటి సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని వారన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వం పని చూపకపోతే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు చెమట విశ్వనాధం, సభ్యులు కుంజా రాములు, సరసమ్మ, ముత్తమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు, దౌర్జన్యాలు ఆపాలి

- ఇరవెండి ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారుల దాడిని ఖండించండి
- పోడు భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడాన్ని ఆపాలి
- తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్



**బూర్గంపహాడ్, జూన్ 22, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివాసి పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి వీటిని అరికట్టాలని, పోడు భూములు బలవంతంగా స్వాధీనం చేసుకోవడాన్ని ఆపాలని తెలంగాణ రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి డి పున్నచంద్, జిల్లా నాయకులు కుంజా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బూర్గం పహాడ్ లో శనివారం తెలంగాణ రైతు కూలీ సంఘం కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఇరవేండి ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారుల దాడులను తెలంగాణ రైతుకూలీ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలిస్తామని నమ్మించి, కొన్ని భూములకు పట్టాలిచ్చి, మరికొన్నిటికి ఇవ్వకుండా మరోపక్క ఫారెస్ట్ అధికారులను అడ్డం పెట్టుకొని, టార్గెట్లు పెట్టి ఆదివాసీల భూములను బలవంతంగా లాక్కొని, ఏజెన్సీ ఆదివాసి ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకొని ఓటమిపాలయ్యిందని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదివాసీల సాగులో ఉన్న చివరి ఎకరా వరకు పోడు భూములకు పట్టాలిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని, ప్రభుత్వం నుండి ఇంకా ఎలాంటి స్పష్టత రాకముందే ఫారెస్ట్ అధికారుల అత్యుత్సాహం ఏజెన్సీ లో ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తున్నాయని, వెంటనే ఫారెస్ట్ అధికారులు అదుపు చేసి ఈ సమస్యను పూర్తిస్థాయి పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అనేక మారుమూల ఆదివాసీ గ్రామాల ప్రజలు కేవలం ఓటర్లుగానే మిగిలిపోతున్నారు తప్ప అక్కడ ఎలాంటి అభివృద్ధి జరగటం లేదని అన్నారు. గతంలో సర్వే చేసిన పోడు భూములను పట్టాలు ఇవ్వకుండా ఏ కారణాలతోవాటిని పెండింగ్ లో ఎందుకు పెట్టారో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ ఇటీవల ఫారెస్ట్ అధికారుల దాడులు, పెరగడమే కాకుండా తిరిగి ప్రజలపై తప్పుడు కేసులు బనాయించుటకు ప్రజలే తమపై దాడి చేసినట్లు కేసులు నమోదు చేస్తూ సరికొత్త పద్ధతులు అవలంబిస్తున్నారని, ఇలాంటి తప్పుడు పద్ధతులు ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచుటకు దోహదం చేస్తాయని, వెంటనే కాంగ్రెస్ పార్టీ పెద్దలు, ప్రజాప్రతినిధులు స్పందించి వీటిని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు, మానవతావాదులు అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా కార్యదర్శి తోలేం మమత, జిల్లా అధ్యక్షురాలు కుంజ సోమక్క, సహాయ కార్యదర్శి సోంది గోపమ్మ, తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరసింహారావు, జిల్లా నాయకులు సోడె రామకృష్ణ, పూజిత, శాంతికు మారి తదితరులు పాల్గొన్నారు.

